

రైతులకు శుభవార్త.. ఆ నిధుల విడుదలకు ముహూర్తం ఫిక్స్

# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు


20న రెండో విడత రైతుభరోసా నిధుల విడుదల

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 19 ఏప్రిల్, 2026 | సంపుటి : 05 / సంచిక : 75/ పేజీలు : 12 / వెల : రూ.5/-


మహిళా సాధికారతలో ఏపీ ముందంజలో ఉంది.. మహిళా సాధికారతలో ఏపీ ముందంజలో ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తే కాంగ్రెస్ అడ్డుపడిందని పేర్కొన్నారు. ఈ పోరాటానికి దేశవ్యాప్త నిరసన నిడదవోలు నుంచి మొదలైందని తెలిపారు. నిడదవోలు పర్యటన చరిత్రలో నిలిచిపోతుందని చెప్పుకొచ్చారు.

## మహిళా సాధికారతలో...

# ముందంజలో ఏపీ..!!

### జగన్ హయాంలో పేదలకు అన్నం లేకుండా చేశారు..

### అన్న క్యాంటీన్లు మూసేసి, పేదలకు అన్నం లేకుండా చేశారు

- ఏపీలో గొడ్డలి పార్టీ ఉందని.. పేదల సమస్యలు పట్టవని ధ్వజం
- పేదలకు అన్నం పెట్టలేని పార్టీలు ఉన్నా ఒక్కటే.. లేకపోయినా ఒక్కటే..
- వైసీపీ అధికారంలోకి వస్తే... అందరిని బెదిరించే విధంగా వ్యాఖ్యలు
- ఇక్కడ ఉన్నది 1995 సీబీఎన్.. ఆ గొడ్డలి పార్టీ ఆగడాలను సాగనివ్వం
- మహిళా రిజర్వేషన్ బిల్లును మోదీ 2023లో తీసుకువచ్చారు
- స్థానిక ఎన్నికల్లో ఎన్టీఆర్ రిజర్వేషన్లు కల్పించారు...
- మహిళలకు కాంగ్రెస్ న్యాయం చేయలేదు..
- త్వరలోనే రాష్ట్రంలో చెత్తను సేకరించే బాధ్యతను తీసుకుంటాం..
- బాగా పనిచేస్తే అభినందిస్తాం.. లేకపోతే పని నేర్పిస్తాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

2 లో





వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అన్న క్యాంటీన్లు మూసేసి, పేదలకు అన్నం లేకుండా చేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో గొడ్డలి పార్టీ ఉందని.. పేదల సమస్యలు పట్టవని ధ్వజమెత్తారు.

**తూర్పుగోదావరి జిల్లా :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అన్న క్యాంటీన్లు మూసేసి, పేదలకు అన్నం లేకుండా చేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో గొడ్డలి పార్టీ ఉందని.. పేదల సమస్యలు పట్టవని ధ్వజమెత్తారు. పేదలకు కడుపునిండా అన్నం పెట్టడానికి జగన్ అండ్ కోకు మనసొప్పదని విమర్శించారు. పేదలకు అన్నం పెట్టలేని పార్టీలు ఉన్నా ఒక్కటే.. లేకపోయినా ఒక్కటేనని ఆగ్రహించారు. వైసీపీ అధికారంలోకి వస్తే అందరినీ నరుకుతామని, నరబలి ఇస్తామని ఆ పార్టీ శ్రేణులు అంటున్నాయని దుయ్యబట్టారు. ఇక్కడ ఉన్నది 1995 సీబీఎన్.. ఆ గొడ్డలి పార్టీ ఆగడాలను సాగనివ్వనని సీఎం హెచ్చరించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఇండియా కూటమి వ్యతిరేకించినందుకు నిరసనగా ఈ రోజు(శనివారం) నిడదవోలులో ఎన్డీఏ కూటమి పక్షాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో సీఎం చంద్రబాబు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

**మహిళా రిజర్వేషన్ బిల్లును మోదీ 2023లో తీసుకువచ్చారు..** మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో తీసుకువచ్చారని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ఈ బిల్లు అమల్లోకి రావాలంటే, 2026లో జనగణన జరగాల్సి ఉందని తెలిపారు. అలాంటి బిల్లుకు ఇండియా కూటమి నేతలు ఎందుకు మద్దతు ఇవ్వలేదని నిలదీశారు. దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గాల పునర్విభజన బిల్లుతో నష్టం జరుగుతోందని ఇండియా కూటమి నేతలు అంటున్నారని.. ఈ విషయంలో ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమాధానం చెప్పారని తెలిపారు. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే తనకు బాధ వేస్తోందని



### పబ్లిసిటీ కోసం.. వైసీపీ నేతలు బురదజల్లే...

## ప్రయత్నం చేస్తున్నారు

రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

నంద్యాల జిల్లా బనగానపల్లెలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ముస్లింల కోసం ప్రత్యేక షాదిఖానాను నిర్మిస్తున్నట్టు తెలిపారు. వైసీపీ నేతలు కావాలనే బురదజల్లేందుకు యత్నిస్తున్నారని.. వారి మాటలు నమ్మవద్దన్నారు.

2



### వైఎస్సార్ సిద్ధాంతాలను జగన్

## మంటగలిపారు..

షర్మిల ధ్వజం

బీజేపీతో ఆయన పెట్టుకున్న అక్రమపొత్తు తేటతెల్లమైంది

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దత్తపుత్రుడు జగన్ తెర తొలగిందని విమర్శించారు. బీజేపీతో ఆయన పెట్టుకున్న అక్రమపొత్తు తేటతెల్లమైందని ఎద్దేవా చేశారు.

## మహిళలను మోసం చేయడం కాంగ్రెస్‌కు...

# అలవాటైంది..!!

### ఇప్పటికే 30 ఏళ్లు కాంగ్రెస్ మోసం చేసింది

- మహిళా రిజర్వేషన్లు ఎప్పుడు అమలవుతాయో ఆ దేవుడికే తెలియాలి
- నిన్న 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవడంతో మహిళా రిజర్వేషన్ల అమలు 2034కి వెళ్తుంది
- మహిళలు సరిగా చేయలేరని కొందరు విమర్శిస్తున్నారు..
- తల్లికి వందనం, స్త్రీ శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలకు చేయూతనిస్తుంది
- కాంగ్రెస్, మిత్రపక్షాలు సహకరిస్తే మహిళా బిల్లు ఆమోదం పొందేది
- మహిళా బిల్లును ఎందుకు ఆమోదించలేదో చెప్పాలని విపక్షాలను నిలదీస్తున్నా..
- 1996లో దేవెగౌడ హయాంలో బిల్లుకు కాంగ్రెస్ మద్దతిచ్చినా వాళ్లు ఒప్పుకోలేదు
- యూపీఏ హయాంలో రాజ్యసభలో బిల్లు ఆమోదించారు
- రాజ్యసభలో భాజపా సమర్థించింది..మరి అప్పుడు లోక్‌సభలో ఎందుకు తీసుకురాలేదు
- అప్పుడే లోక్‌సభలో తీసుకువచ్చి ఉంటే ఆ క్రెడిట్ కాంగ్రెస్‌కే దక్కేది
- 2023లో మహిళా బిల్లు వచ్చినా.. 2026లో జనగణన జరగాల్సి ఉంది
- జనగణన, డీలిమిటేషన్ తర్వాత మహిళా బిల్లుపై ముందుకెళ్లాలి
- దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తున్నారు
- మహిళలకు చేసిన దగా, మోసమని హెచ్చరిస్తున్నా...: సీఎం చంద్రబాబు

2 లో



**నిడదవోలు:** మహిళలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైపోయిందని సీఎం చంద్రబాబు విమర్శించారు. ఇప్పటికే 30 ఏళ్లు కాంగ్రెస్ మోసం చేసిందని, మహిళా రిజర్వేషన్లు ఎప్పుడు అమలవుతాయో ఆ దేవుడికే తెలియాలని వ్యాఖ్యానించారు. నిన్న 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవడంతో మహిళా రిజర్వేషన్ల అమలు 2034కి వెళ్తుందని అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు సరిగా చేయలేరని కొందరు విమర్శిస్తున్నారని, ఆడబిడ్డలే మగవారి కంటే ఎక్కువగా సంపాదిస్తున్నారంటే అది మహిళల శక్తి కాదా అని అన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలకు చేయూతనిస్తున్నట్లు చెప్పారు. "కాంగ్రెస్, మిత్రపక్షాలు సహకరిస్తే మహిళా బిల్లు ఆమోదం పొందేది. మహిళా బిల్లును ఎందుకు ఆమోదించలేదో చెప్పాలని విపక్షాలను నిలదీస్తున్నా. 1996లో దేవెగౌడ హయాంలో బిల్లుకు కాంగ్రెస్ మద్దతిచ్చినా వాళ్లు ఒప్పుకోలేదు. ఆ తర్వాత నాలుగుసార్లు బిల్లు వచ్చినా ఆమోదం పొందకుండా కాంగ్రెస్ అడ్డుకుంది. యూపీఏ హయాంలో రాజ్యసభలో బిల్లు ఆమోదించారు. రాజ్యసభలో భాజపా సమర్థించింది.. మరి అప్పుడు లోక్‌సభలో ఎందుకు తీసుకురాలేదు. అప్పుడే లోక్‌సభలో తీసుకు వచ్చి ఉంటే ఆ క్రెడిట్ కాంగ్రెస్‌కే దక్కేది. 2023లో మహిళా బిల్లు వచ్చినా.. 2026లో జనగణన జరగాల్సి ఉంది. జనగణన, డీలిమిటేషన్ తర్వాత మహిళా బిల్లుపై

### నిడదవోలు-దువ్వాడ మధ్య మూడు, నాలుగు

## రైల్వేలైన్ల నిర్మాణానికి కేంద్రం

# గ్రీన్‌సిగ్నల్..!!

### ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంలో రవాణా వ్యవస్థ మరింత బలోపేతం

### ఈ ప్రాజెక్టు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, పారిశ్రామిక ప్రగతికి ఊపిరిపోస్తుంది

ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంలో రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర రైల్వేశాఖ ఒక భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. అత్యంత రద్దీగా ఉండే చెన్నై - హౌరా ప్రధాన మార్గంలో భాగంగా, నిడదవోలు నుంచి దువ్వాడ వరకు మూడు, నాలుగో రైల్వేలైన్ల నిర్మాణానికి ఆమోదం తెలిపింది.




**ప్రాజెక్టు అంచనాలు..** ఈ మెగా ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాథమిక గణాంకాలు ఈ విధంగా ఉన్నాయి. మొత్తం 198 కిలోమీటర్ల నిర్మాణానికి రూ. 9889 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా.

**లక్ష్యం:** క్వాడ్రూప్లింగ్ (నాలుగు లైన్ల నిర్మాణం) ద్వారా రైళ్ల రద్దీని తగ్గించడం.

**కవర్ చేసే జిల్లాలు:** తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం.

**పోర్టుల అనుసంధానం, పారిశ్రామికాభివృద్ధి..** తూర్పు తీరంలో ఉన్న ప్రధాన ఓడరేవులను ఈ రైల్వే లైన్ అనుసంధానిస్తుంది. దీనివల్ల ఎగుమతులు, దిగుమతులు సులభతరం అవుతాయి.

# మహిళా సాధికారతలో ముందంజలో ఏపీ..!!

**(మొదటిపేజి తరువాయి)** సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**స్థానిక ఎన్నికల్లో ఎన్టీఆర్ రిజర్వేషన్లు కల్పించారు...** మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు, సమాన ఆస్తి హక్కును దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు కల్పించారని ఉద్ఘాటించారు. ఏపీ డ్వాక్రా మహిళలు దేశ వ్యాప్తంగా నెంబర్ వన్‌గా పనిచేస్తున్నారని ప్రశంసించారు. వరకట్న సమస్య పోయిందని చెప్పుకొచ్చారు. ఆడబిడ్డలే భర్త కంటే ఎక్కువ సంపాదిస్తున్నారంటే, అది ఆడబిడ్డల శక్తి అని తెలిపారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు అనుకుని ఉంటే మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో పాసయ్యేదని.. కానీ ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఈ నాటిది కాదని చెప్పుకొచ్చారు.

**మహిళలకు కాంగ్రెస్ న్యాయం చేయలేదు..** మహిళలకు ఎప్పుడు న్యాయం చేయని పార్టీ, ద్రోహం చేస్తున్న పార్టీ కాంగ్రెస్ అని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. మహిళలకు రిజర్వేషన్లు వచ్చేవరకు పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. తన 50 ఏళ్ల రాజకీయ జీవితంలో, 2024లో వచ్చిన మెజార్టీ ఎప్పుడూ చూడలేదని ప్రస్తావించారు. ఆడబిడ్డలను చట్టసభల్లో చూడాలనేదే తన ఆకాంక్ష అని చెప్పుకొచ్చారు. మహిళలకు వ్యతిరేకంగా పనిచేసే పార్టీలను మనుగడ సాగించకుండా చేయాలని అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని బాగు చేసే బాధ్యత తాను తీసుకుంటానని ఎన్నికల ముందు చెప్పానని తెలిపారు. 'మన ఇల్లు – మన వీధి – మన ఊరు' అనే ఆలోచన ప్రజలకు రావాలని సూచించారు. స్వచ్ఛాంధ్ర కోసం 15 నెలలుగా కష్టపడుతున్నానని పేర్కొన్నారు. ఈ శనివారం 'జలధార – జలహారతి' అనే థీమ్‌తో ముందుకు వచ్చానని.. వంద రోజుల కార్యాచరణతో పనిచేస్తానని స్పష్టం చేశారు.

**చెత్తను సేకరించే బాధ్యతను తీసుకుంటా..** త్వరలోనే రాష్ట్రంలో నూటికి నూరు శాతం చెత్తను సేకరించే బాధ్యతను తీసుకుంటామని సీఎం చంద్రబాబు తెలిపారు. చెత్తే మన సమస్య.. మన ఆరోగ్యానికి సమస్య అని చెప్పారు. 13 నగరాల్లో స్వీపింగ్ యంత్రాలను తీసుకువస్తున్నామని.. టెండర్లు పిలిచామని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామని వెల్లడించారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామని ఉద్ఘాటించారు. ప్రతీనెల పేదల సేవలో 60 లక్షల మందికి, ఏడాదికి రూ.33వేల కోట్లతో పెన్షన్లు ఇస్తున్నామని వివరించారు. అక్వాకల్చర్‌ను పరిశ్రమగా తీసుకెళ్లాలని సూచించారు. అక్వా కల్చర్‌తో కొంత కాలుష్య సమస్యలు వస్తున్నాయని ప్రస్తావించారు. ఆ కాలుష్యం లేకుండా చర్యలు తీసుకుని, అక్వాను అభివృద్ధి చేస్తామని చెప్పుకొచ్చారు. గోదావరి పుష్కరాలను మూడోసారి నిర్వహించే అదృష్టం తనకే దక్కిందని అన్నారు. పుష్కరాల కంటే ముందుగానే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని తెలిపారు. అమరావతి రాజధానిగా కేంద్రం ఓ బిల్లు తెచ్చిందని పేర్కొన్నారు.

**త్వరలోనే ఆకస్మిక తనిఖీలకు వస్తా..** సీఎం చంద్రబాబు నిడదవోలు పర్యటనలో తక్కువ అభివృద్ధి చూపించిన శాఖల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే ఆకస్మిక తనిఖీలకు వస్తానని తెలిపారు. బాగా పనిచేస్తే అభినందిస్తానని.. లేకపోతే పని నేర్పిస్తానని.. అప్పటికీ బాగాలేకపోతే.. ఇక బాగుండదని హెచ్చరించారు. అధికారులు, తాను ప్రజలకు సేవకులం మాత్రమేనని.. పెత్తందార్లం కామని స్పష్టం చేశారు. కొన్ని శాఖలకు వ్యసనాలు ఉన్నాయని.. ఆ వ్యసనాలు పోవాలని సీఎం చంద్రబాబు మందలించారు.

## మహిళలను మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటైంది..!!

**(మొదటిపేజి తరువాయి)** ముందుకెళ్లాలి. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. వాజ్‌పేయి హయాంలో 1971 జనాభా లెక్కల ప్రకారం ముందుకెళ్లారు. ప్రజలను తప్పుదోవ పట్టించి మహిళలకు రిజర్వేషన్లు దక్కకుండా చేశారు. ఇది దేశద్రోహం.. మహిళలకు చేసిన దగా, మోసమని హెచ్చరిస్తున్నా" అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వైఎస్సార్ సిద్ధాంతాలను జగన్ మంటగలిపారు.. షర్మిల ధ్వజం

**బీజేపీతో ఆయన పెట్టుకున్న అక్రమపొత్తు తేటతెల్లమైంది**

**వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దత్తపుత్రుడు జగన్ తెర తొలగిందని విమర్శించారు. బీజేపీతో ఆయన పెట్టుకున్న అక్రమపొత్తు తేటతెల్లమైందని ఎద్దేవా చేశారు.**

**అమరావతి :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దత్తపుత్రుడు జగన్ తెర తొలగిందని



విమర్శించారు. బీజేపీతో ఆయన పెట్టుకున్న అక్రమపొత్తు తేటతెల్లమైందని ఎద్దేవా చేశారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. విపక్షం ముసుగులో ఉన్నది సైతం RSS పక్షమేనని నిజ నిర్ధారణ జరిగిందని తెలిపారు. వైసీపీ హయాంలో చేసిన అవినీతి కోసం ఇంతలా బీజేపీతో అంటకాగాలా..? అని ప్రశ్నించారు. కేసుల నుంచి రక్షణ కోసం బానిసగా బతకాలా..? అని ఎద్దేవా చేశారు. ఇదేనా జగన్ చెప్పే వైఎస్సార్ ఆశయాలు, వారసత్వం..? అని నిలదీశారు. మహానేత వైఎస్సార్ సిద్ధాంతాలను మంట గలిపినందుకు, విలువలకు తూట్లు పొడిచినందుకు జగన్ ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు.

**వైఎస్సార్ ఆత్మ ఘోషిస్తోంది..** జగన్ చేసిన నీచపు పనికి వైఎస్సార్ ఆత్మ నిజంగా ఘోషిస్తోందని షర్మిల విమర్శించారు. మహిళా బిల్లును, డీ లిమిటేషన్‌కి లింక్ పెట్టడం జగన్ అవివేకానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు ఎవరు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. మహిళలకు అగ్రతాంబూలం అందిస్తుంటే అభ్యంతరం ఎవరికీ లేదని అన్నారు. కాంగ్రెస్‌తో సహా దేశవ్యాప్తంగా విపక్షాల ఐక్యత ఒకటేనని చెప్పుకొచ్చారు. మహిళా బిల్లు పాస్ అయ్యింది 2023లోనేనని ప్రస్తావించారు. నియోజకవర్గాల పునర్విభజనపై, మహిళా రిజర్వేషన్లపై కాంగ్రెస్ స్టాండ్ క్లియర్‌గా ఉందని వ్యాఖ్యానించారు.

**వారికి రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి..** 2026 జనాభా లెక్కలు అందుబాటులోకి రావాలని షర్మిల సూచించారు. కులగణన ద్వారా SC, ST, OBC\ సంఖ్య తేలాలని అన్నారు. కులాల ఆధారంగా డీ లిమిటేషన్‌లో రిజర్వేషన్లు పాటించాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన కులాలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించి న్యాయం చేయాలని కోరారు. ప్రస్తుత 543 స్థానాలకు తక్షణం మహిళా రిజర్వేషన్లను పాటించాలని సూచించారు. చిన్న రాష్ట్రాల వాదనలను పరిగణనలోకి తీసుకొని సమ్మతమైన పరిష్కారం చూపాలని అన్నారు. అధికారిక గణాంకాలు లేకుండా 50 శాతం పెంచి... దేశాన్ని అభివృద్ధి చేస్తున్నామని బీజేపీ చెబితే గుడ్డిగా జగన్ సైతం నమ్మడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని షర్మిల పేర్కొన్నారు.

## రైతులకు శుభవార్త.. ఆ నిధుల విడుదలకు ముహూర్తం ఫిక్స్

**తెలంగాణ రైతులకు శుభవార్త. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'రైతు భరోసా' పథకం రెండో విడత నిధుల విడుదలకు ముహూర్తం ఖరారైంది.**




భూపాలపల్లి జిల్లా : తెలంగాణ రైతులకు శుభవార్త. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'రైతు భరోసా' పథకం రెండో విడత నిధుల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రైతులకు పెట్టుబడి సాయం అందనుంది.

**రైతు భరోసా రెండో విడత..** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (జవీ =వఝుత్ష్ర =వసఎ) రైతు సంక్షేమమే ధ్యేయంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. వానాకాలం సాగుకు అన్నదాతలు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో రైతు భరోసా నిధులు విడుదల చేయాలని సీఎం నిర్ణయించారు.

**నిధుల విడుదల వేదిక..** భూపాలపల్లి జిల్లా కాటారంలో ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ నిధులను విడుదల చేయనున్నారు. బటన్ నొక్కి నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదును జమ చేయనున్నారు. రెండో విడత నిధుల విడుదల ద్వారా రాష్ట్రంలోని మెజారిటీ రైతులకు లబ్ధి చేకూరనుంది. ప్రతి ఎకరానికి రూ. 6,000 చొప్పున పెట్టుబడి సాయం అందనుంది. ఈ విడతలో 45,11,947 మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.50 కోట్ల ఎకరాలకు ఈ సాయం వర్తించనుంది.

**నిధుల వివరాలు..** ప్రభుత్వం రైతు భరోసా కోసం భారీగా నిధులను వెచ్చిస్తోంది. దీనికి సంబంధించిన గణాంకాలు కింది విధంగా ఉన్నాయి. ఇప్పటికే ప్రభుత్వం రూ. 3,590 కోట్లను రైతుల ఖాతాల్లో సక్సెస్‌ఫుల్‌గా జమ చేసింది. 20వ తేదీన రూ. 5,653 కోట్లు జమ కానున్నాయి. మొత్తం 73 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనుంది. మిగిలిన రైతుల కోసం మూడో విడత నిధులను విడుదల చేయడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించింది.

**పెట్టుబడి కష్టాల నుంచి రైతన్నకు ఉపశమనం..** విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో ఈ నగదు అందడం వల్ల రైతన్నలకు వడ్డీ వ్యాపారుల భారం తప్పుతుంది. నిధులు సకాలంలో అందడం వల్ల అన్నదాతలు సాగు పనులను వేగవంతం చేసే అవకాశం ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చే క్రమంలో రైతు భరోసా నిధుల విడుదలకు ప్రాధాన్యం ఇస్తోంది. కాటారం సభ వేదికగా జరగనున్న ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యవసాయ రంగంలో కొత్త ఉత్సాహాన్ని నింపనుంది.

## 'స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర'లో పాల్గొన్న మంత్రి సవిత

**పెనుకొండ:** శ్రీసత్య సాయి జిల్లా పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని భోగసముద్రం



చెరువులో నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఉద్యోగులు, కార్మికులతో కలిసి చెరువులో నాచు తొలగించారు. చెరువు పరిసరాల్లో చెత్త ఏరివేశారు. అనంతరం ఉద్యోగులు, కార్మికులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.

## పబ్లిసిటీ కోసం వైసీపీ నేతలు...

# బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు: జనార్ధన్ రెడ్డి

**నంద్యాల జిల్లా బనగానపల్లెలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ముస్లింల కోసం ప్రత్యేక షాదిఖానాను నిర్మిస్తున్నట్టు తెలిపారు. వైసీపీ నేతలు కావాలనే బురదజల్లేందుకు యత్నిస్తున్నారని.. వారి మాటలు నమ్మవద్దన్నారు.**

**నంద్యాల :** బనగానపల్లెలో రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పర్యటించారు. పట్టణంలోని వైఎస్సార్ బీసీ కాలనీలో ఇళ్ల స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల పట్టాల పంపిణీకి అనువుగా చేపట్టిన జంగిల్ క్లియరెన్స్ పనుల్లో భాగంగా స్థానిక అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్న ఈద్గాను అధికారులు తొలగించిన విషయంపై ఆయన వివరణ ఇచ్చారు. అధికారికంగా ఆ నిర్మాణానికి ఎలాంటి అనుమతులూ లేకపోవడంతోనే తొలగించాల్సి వచ్చిందన్నారు. మరో అనువైన స్థలాన్ని ఎంపిక చేసి, సకల సౌకర్యాలతో ఈద్గాను నిర్మిస్తామని ముస్లిం మత పెద్దలకు మంత్రి హామీ ఇచ్చారు. మరో 15 రోజుల్లోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. 'ఈద్గా తొలగింపు అంశాన్ని స్థానిక వైసీపీ నేతలు, మాజీ ఎమ్మెల్యే రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. నన్ను విమర్శించే స్థాయి, నా గురించి నైతికంగా మాట్లాడే హక్కు వారికి లేదు. పబ్లిసిటీ కోసం వైసీపీ నేతలు బురదజల్లే



ప్రయత్నం చేస్తున్నారు. బనగానపల్లె సెంటర్లో 2018లో మైనార్టీల కోసం షాదిఖానా నిర్మాణం చేపడితే అధికారంలోకి వచ్చాక నాటి వైసీపీ ఎమ్మెల్యే గాలికొదిలేశారు. ఊరిబయట కమ్యూనిటీ హాల్ నిర్మించి, అదే షాదీఖానా అని ముస్లిం సోదరులను మాజీ ఎమ్మెల్యే మభ్యపెట్టే ప్రయత్నం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడాలేని విధంగా నేడు బనగానపల్లెలో ముస్లిం మైనార్టీ సోదరుల కోసం భారీ స్థాయిలో షాదిఖానా నిర్మిస్తున్నాం. గతంలో ఇక్కడ ముస్లింల కోసం.. అన్ని వసతులతో ఒక మదర్సా, కాంపౌండ్ వాల్ కూడా నిర్మించాం' అని జనార్ధన్ రెడ్డి వివరించారు. తాను రాజకీయాల్లోకి రాకముందు బనగానపల్లె బస్టాండ్ సమీపంలో ముస్లిం సోదరుల కోసం ఒక దర్గాను కూడా నిర్మించినట్టు మంత్రి తెలిపారు. వైసీపీ నేతల మాటలను ముస్లిం సోదరులు నమ్మవద్దని ఆయన కోరారు. నేడు రాజకీయ ఉనికి కోసం మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా వైసీపీ వ్యవహరిస్తోందని, తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముస్లిం మైనార్టీల పక్షపాతి అని జనార్ధన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# సంపాదకీయం

## భారత జెండా ఉన్న ట్యాంకర్‌పై దాడి..

**హోర్ముజ్‌లో కాల్పులు..**

**పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. నౌకా దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఇరాన్ మళ్లీ హోర్ముజ్ జలసంధిని మూసేసింది. తాజాగా హోర్ముజ్‌లో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలపై కాల్పులు జరిగినట్లు వార్తలు వస్తున్నాయి.**




పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. నౌకా దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఇరాన్ మళ్లీ హోర్ముజ్ జలసంధిని మూసేసింది. తాజాగా హోర్ముజ్‌లో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలపై కాల్పులు జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. రెండు వాణిజ్య నౌకలపై ఇరాన్ సైన్యం కాల్పులకు పాల్పడినట్టు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. వాటిల్లో భారత జెండా ఉన్న ట్యాంకర్ ఒకటి ఉన్నట్టు సమాచారం హోర్ముజ్ జలసంధి గుండా వెళ్తున్న రెండు వాణిజ్య నౌకలపై ఐఆర్‌జీసీకి చెందిన ఇరాన్ గన్‌బోట్లు కాల్పులు జరిపాయి. అయితే ఈ దాడిలో ట్యాంకర్లు, వాటిల్లోని సిబ్బంది సురక్షితంగానే ఉన్నారని సమాచారం. ఈ నేపథ్యంలో భారత్‌కు చెందిన మరో రెండు నౌకలను దారి మళ్లించినట్టు 'ట్యాంకర్ ట్రాకర్స్' తెలిపింది. ఇరాక్ నుంచి రెండు మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత్‌కు తీసుకొస్తున్న ట్యాంకర్లు హోర్ముజ్ జలసంధి నుంచి వెనక్కి మళ్లినట్టు సమాచారం. కాగా, అమెరికాతో చర్చల సందర్భంగా హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్టు శుక్రవారం ఇరాన్ ప్రకటించింది. అయితే ఇరాన్ ఓడ రేవుల చుట్టు అమెరికా దిగ్బంధనాన్ని కొనసాగిస్తున్నట్టు ట్రంప్ ప్రకటించారు. దీంతో ఇరాన్ తిరిగి హోర్ముజ్ జలసంధిని మూసేసింది. హోర్ముజ్ జలసంధిని మూసేసినట్టు ఇరాన్ ప్రకటించిన కొద్ది గంటల్లోనే ఈ కాల్పులు జరిగాయి.

### బొమ్మ కార్లతో పేలుళ్లకు ప్లాన్..

## నలుగురు అనుమానితుల అరెస్టు

**సున్నితమైన ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని పేలుళ్లు జరిపేందుకు రెక్కీలు నిర్వహిస్తూ, ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంల ద్వారా ఇతరులను రిక్రూట్ చేసేందుకు ప్లాన్ చేస్తున్న నలుగురు వ్యక్తులను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు.**

**న్యూఢిల్లీ:** సున్నితమైన ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని పేలుళ్లు జరిపేందుకు రెక్కీలు




నిర్వహిస్తూ, ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంల ద్వారా ఇతరులను రిక్రూట్ చేసేందుకు ప్లాన్ చేస్తున్న నలుగురు వ్యక్తులను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. నిఘా ఆధారిత ఆపరేషన్ ద్వారా ఇద్దరు నిందితులు మోసైబ్ అహ్మద్, హహమ్మద్ హమాద్‌లను మహారాష్ట్రలో, షేక్ ఇమ్రాన్ అనే వ్యక్తిని ఒడిశాలో, మహమ్మద్ సోహైల్‌ను బిహార్‌లో అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరిని ఐఈడీ అమర్చిన రిమోట్ కంట్రోల్ బొమ్మ కారు తయారీకి యత్నిస్తుండగా పట్టుకున్నారు. నలుగురు నిందితులు తీవ్రవాద భావజాలంతో ప్రభావితమైనట్టు అధికారులు తెలిపారు. నిందితులలో ఒకడు ఎర్రకోట తమలక్ష్యమని తెలిపే సంకేతంతో నల్లజెండాతో కూడిన ఎర్రకోట మార్ఫింగ్ ఫోటోను షేర్ చేసినట్టు గుర్తించామని చెప్పారు. షేక్ ఇమ్రాన్ అనే నిందితుడు 2025లో ఎర్రకోట, ఇండియా గేట్ సహా కీలక ప్రదేశాల్లో రెక్కీ నిర్వహించినట్టు తెలిపారు. మోసైబ్ గతంలో గల్ఫ్ దేశాల్లో ఆటో ఎలక్ట్రీషియన్‌గా పనిచేశాడని, ఐఈడీ అమర్చిన రిమోట్ కంట్రోల్ కారు డిజైన్‌కు అవసరమైన సాంకేతిక నైపుణ్యం అతనికి ఉందని గుర్తించామని వివరించారు. ఈ నలుగురిపై కేసు నమోదు చేసి నిందితుల నెట్‌వర్క్ ఛేదించేందుకు, ఇతర ముఠాలతో సంబంధాలను గుర్తించేందుకు దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు.

### దక్షిణ భారత్, చిన్న రాష్ట్రాలకు విపక్షాలు

## అన్యాయం చేశాయి: లోకేశ్

**అమరావతి:** పునర్విభజన, రాజ్యాంగ సవరణ బిల్లులను అడ్డుకున్న ప్రతిపక్ష పార్టీలు..



దక్షిణ భారతదేశం, ఈశాన్య రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలకు అన్యాయం చేశాయని మంత్రి నారా లోకేశ్ ఆరోపించారు. ఇప్పటివరకు ఆర్టికల్ 81 ప్రకారం రాష్ట్రాల మధ్య స్థానాల పంపిణీ ఫ్రీజ్‌లో ఉండేదని వ్యాఖ్యానించారు. ఈ బిల్లులు లేకపోతే, 2026 జనగణన తర్వాత జనాభా ఆధారంగా మాత్రమే స్థానాలు నిర్ణయిస్తారన్న లోకేశ్.. దీంతో మంచి పనితీరు చూపిన రాష్ట్రాలు నష్టపోతాయన్నారు. ఇది ఫెడరల్ సమతుల్యతపై నేరుగా దాడి చేసినట్లేనన్నారు. ఈ నష్టం ప్రతిపక్ష పార్టీల వల్ల జరిగిందని లోకేశ్ విమర్శించారు.

## 20న రెండో విడత రైతుభరోసా నిధుల విడుదల

**హైదరాబాద్:** తెలంగాణలో ఈ నెల 20వ తేదీన రెండో విడత రైతుభరోసా నిధులు విడుదల చేయనున్నారు. భూపాలపల్లి జిల్లా కాటారం బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి



వీటిని విడుదల చేయనున్నారు. రెండో విడతలో 45,11,947 మంది రైతులకు రూ.5,653 కోట్ల నిధులు జమ కానున్నాయి. మార్చి 22న సిద్దిపేట జిల్లా నర్మెటలో జరిగిన బహిరంగ సభలో తొలి విడతగా 1.50 కోట్ల ఎకరాలకు రూ.3,590 కోట్లు జమ చేసిన సంగతి తెలిసిందే.

# నేడు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : డాక్టర్ ఎస్ఎఫ్ బాషా

**వేంపల్లె ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** పట్టణంలోని గండిరోడ్డు నందు గల బాషా హాస్పిటల్ నందు ప్రతి ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు డాక్టర్




ఎస్ఎఫ్ బాషా వెల్లడిం చారు. ప్రముఖ కంటి వైద్య నిపుణురా లు డా.సుఫియా, ఉచిత కంటి పరిక్షలతో పాటు వైద్య సేవలు అందించ నున్నట్లు తెలిపారు. వివిధ రకాల కంటి సమస్యలతో బాధపడు తున్న వారు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు డాక్టర్ అందుబాటులో ఉండనున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే కంటి శుక్లాల సమస్యలపై ఉచితంగా శస్త్ర చికిత్సలు కూడా చేయనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు స్థానిక బాషా హాస్పిటల్ సిబ్బందిని సంప్రదించాలని డాక్టర్ భాష సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలకు మైక్ సెట్...
# విరాళం ఇచ్చిన డాక్టర్. శంకర్ శర్మ

**కర్నూలు ఏప్రిల్18సూర్య న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు ఉండడం సంతోషంగా ఉందని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ



అన్నారు. కర్నూలు లోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల కు డాక్టర్. శంకర్ శర్మ పెద్ద మైక్ సెట్ విరాళంగా అందించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతాధి కారులు కావాలని కోరారు. ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉన్నందున విద్యార్థులు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. బయట ఆహరం తీసుకోకుండా వసతి గృహంలో అందిస్తున్న వాటిని మాత్రమే తీసుకోవాలని సూచించారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల కు తనవంతు సహయసహకారాలు భవిష్యత్తులో అందిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలోజిల్లా ట్రైజల్ వెల్ఫేర్ అధికారి సురేష్ కుమార్, ప్రిన్సిపాల్ అరుణ, సలోమి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన
# రాధాబంగ్లా వాసులు

**పలమనేరు ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** పలమనేరు మున్సిపల్ పరిధిలోని రాధాబంగ్లా వాసులు శనివారం పలమనేరు శాసనసభ్యులు అమరనాథరెడ్డిని కలసి ఘనంగా



సన్మానించారు. గత నెలలో రాధా బంగ్లా ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యేను ఆలయ నిర్మాణానికి స్థలం కావాలని స్థానికులు విన్నవించుకున్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఆ ప్రాంతంలోని ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి స్థానికులకు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. దీంతో రెండు సెంట్లు స్థలాన్ని ఆలయ నిర్మాణం కోసం అధికారులు కేటాయిస్తూ చర్యలు తీసుకున్నారు. దీనిపై హర్షం వ్యక్తం చేస్తూ రాధా బంగ్లా వాసులు ఎమ్మెల్యేను కలిసి సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ ప్రాంతవాసులు జగదీష్ నాయుడు, రామ్మూర్తి నాయుడు,రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# అరికేర గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన
# ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి

## కూటమి హయాంలో విద్యావ్యవస్థపై తనిఖీలు కరువు

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** నియోజకవర్గంలోని ఆలూరు మండలం అరికేర గ్రామంలో గురుకుల పాఠశాలను నియోజకవర్గ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మాట్లాడుతూ..





కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఎక్కడ చూసినా విచ్చలవిడిగా మద్యం ఏరులై పారుతుందని, అలాంటప్పుడు విద్యావ్యవస్థ పై అధికారుల పరిశీలనలు ఎలా ఉంటాయని మండిపడ్డారు.ఎంతో పవిత్రమైన పాఠశాలలో కూడా విద్యార్థి చేతుల్లో మందు బాటిళు ,,సిగరెట్లు, కనిపిస్తున్నాయని ఇందుకు కారకులైన వారిని వెంటనే శిక్షించాలని అన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అదుపు తప్పిందన్నారు. ఇక్కడ వంట చేసే వాళ్ళు కూడా వంట చేయడం మానేశారనీ,పిల్లలు పరిస్థితి చాలా ఘోరాతి ఘోరంగ ఉందని ఆక్రోశం వెలిబుచ్చారు.ప్రతి గ్రామాలలో ప్రతి వీధిలో బెల్ట్ షాపులు ఉన్నాయనీ,మద్యం షాపులు నడపడంలో ఉన్న శ్రద్ధ పాఠశాలల నిర్వహణపై కూటమి ప్రభుత్వానికి లేదని ఎద్దేవ చేశారు.ఇక్కడ ఉన్న పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులుకు కూటమి నాయకుల సఫోర్ట్ ఉనందువల్ల ఇలా జరుగుతుందన్నారు.అలాగే జిల్లా కలెక్టర్,గురుకుల పాఠశాలలో ఉండే సమస్యలు గురించి ఫోన్ ద్వారా ఆయన మాట్లాడారు.అదేవిధంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.ఇక్కడ పరిస్థితులు అదుపులోకి వచ్చేంతవరకు తాను ప్రతి 15 రోజులు ఒక్కసారి విజిట్ చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, బివిఆర్ అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ మరియు అక్షర అభ్యాస కార్యక్రమం







**యాడికి ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మండల కేంద్రం లోని బుగ్గ రోడ్డు యందు ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నంబరు 4 యందు శనివారం 5 వ తరగతి విద్యార్థులకు మండల విద్యాధికారి 2 సీతారామాంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించిగ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలో నూతనముగా చేరిన విద్యార్థులకు సరస్వతి పూజ కార్యక్రమం నిర్వహించి అక్షర అభ్యాసము కార్యక్రమం నిర్వహన మండల విద్యాధికారి చేతులు మీదుగా చేయించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలోనే మంచి అలవాట్లు నేర్చుకోవడం, తెలియని విషయాలు ఉపాద్యాయులు ద్వారా తెలుసుకొని, మీ భవిష్యత్తు కు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల లో మంచి విశ్లేషణ తో కూడిన విద్య ను అనుభవం కలిగిన ఉపాద్యాయులతో అందించడం జరుగుతుంది. అంతేగాక ప్రభుత్వం పిల్లల కు అనేక సౌకర్యాలు ఉచితంగా అందిస్తూ ఉంది, కావున తల్లిదండ్రులు ఈ విషయం గమనించి మీ పిల్లలను ప్రభుత్వపాఠశాల ల యందు చేర్పించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి 2 సీతారామాంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ఉపాద్యాయులు శైలజ కుమారి, రవీంద్ర, వరలక్ష్మీ, పద్మావతి, రంగస్వామి రెడ్డి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లూరు శ్రీ దెక్కల పోలమ్మ తల్లి జాతర
# మహోత్సవాలు ప్రారంభం

## భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ పిలుపు

**గండేపల్లి ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మండలంలోని తాళ్లూరు గ్రామంలో వెలసియున్న శ్రీ శ్రీ శ్రీ దెక్కల పోలమ్మ తల్లి అమ్మవారి 133వ జాతర మహోత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య



ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఈ నెల 20వ తేదీ సోమవారం రాత్రి 10 గంటల నుండి జాగరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వెల్లడించింది. అనంతరం మంగళవారం ఉదయం 10 గంటల నుండి భక్తులు అమ్మ వారికి ముడుపులు, మొక్కుబడులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించవచ్చని సూచించారు. ఇక 23వ తేదీ గురువారం నాడు భారీ అన్నసమారాధనను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మహోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ కోరింది. జాతర సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తుల రాకపోకలతో తాళ్లూరు గ్రామం సందడిగా మారింది.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర అవగాహన ర్యాలీ

**సీతారామపురం ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మనతోపాటు మన చుట్టూ ఉన్న ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంటే స్వచ్ఛమైన వాతావరణంతో పాటు ఆరోగ్యకరమైన శరీరాన్ని కలిగి




ఉండి జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని ఎంపీడీవో శివప్రసాద రావు తెలిపారు. శనివారం సీతారామపురం మండల కేంద్రంలోని బిట్- 1సచివాలయం వద్ద స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించి ర్యాలీ నిర్వహించారు. స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమం యొక్క ప్రతిజ్ఞ చేశారు. ఎండలు తీవ్రతరం అవుతున్న దృష్ట్యా స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమంలో కీలక పాత్ర పోషించాల్సిన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గైర్హాజరు కావడం పట్ల పలువురు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. కేవలం స్వర్ణాంధ్ర స్వచంద్ర ర్యాలీ కార్యక్రమం మండల కార్యాలయం వరకే పరిమితం కావడంపై అధికారుల తీరుపై పలు విమర్శలు వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమంలో టిడిపి మండల యూత్ అధ్యక్షుడు పసుపులేటి వికాస్ బాబు, మాజీ సర్పంచ్ కొడవటికంటి భాగ్యమ్మ, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# దేవస్థానంకు వెండి నాగాభరణం

**శ్రీశైలం(దేవస్థానం) ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** శ్రీశైలం దేవస్థానంకు శనివారం యం.నవ్యరవీంద్రారెడ్డి, హైదరాబాద్ వాస్తవ్యులు అయిదు శిరస్సులతో కూడిన వెండి



నాగాభరణాన్ని దేవస్థానమునకు సమర్పిం చారు. వెండి నాగాభరణం బరువు 2 కేజీల 400 గ్రాములుఆలయ ప్రాంగణములోని ఆశీర్వచన మండపములో దాతలు వీటిని అమ్మవారి ఆలయ ప్రధానార్చకులు విజయ స్వామి, ఉప ప్రధానార్చకులు యం. శివశంకరయ్య,



పర్యవేక్షకులు గంజి రవి, అమ్మవారి ఆలయం ఇన్‌స్పెక్టర్ కె. మల్లి కార్జునలకు అందజేశారు. అనంతరం దాతలకు తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేశారు.

## అగ్ని ప్రమాదాల తీవ్రత తగ్గించడానికి...
# అగ్ని భద్రత పరికరాల నిర్వహణ కీలకం

### అగ్నిమాపక అధికారి శివ రామి రెడ్డి

**వేంపల్లె ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** అగ్ని ప్రమాదాల తీవ్రత తగ్గించడానికి అగ్ని భద్రత పరికరాల నిర్వహణ కీలకమని అగ్నిమాపక అధికారి శివ రామి రెడ్డి తెలిపారు. అగ్నిమాపక




శాఖ వారోత్సవాలలో భాగం గా 5 వ రోజు పట్టణంలోని గండిరోడ్డు నందు గల సాయి రజిత ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ బంక్ నందు ఆయిల్ ఫైర్స్ మరియు వాహనాలలో జరిగే అగ్ని ప్రమాదాల గురించి వాటి వల్ల కలిగే ఆస్తి మరియు ప్రాణ నష్టం గురించి పెట్రోల్ బంక్ నందు పనిచేయుచున్న సిబ్బందికి మరియు యజమాన్యం వారికి అవగాహన కల్పించారు. పెట్రోల్ బంకుల యందు వాహనాలకు పెట్రోల్ నింపుకునేటప్పుడు సెల్‌ఫోన్ లో మాట్లాడితే అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయని అవి జరిగినప్పుడు సిబ్బంది ఎలా ఎదుర్కోవాలనే దానిపై డేమో చేసి చూపించారు. మరియు శ్రీ సాయి రజిత గ్యాస్ గోడౌన్ సిబ్బందికి చుట్టుపక్కల ప్రజలకు అగ్నిప్రమాదాలు ఎలా జరుగుతాయి నియంత్రణకు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలని వాటి గురించి డెమో ద్వారా అవగాహన కల్పించి, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంక్ మేనేజర్ మోహన్, శ్రీ సాయి రజిత గ్యాస్ మేనేజర్ రత్నతేజ మరియు అగ్నిమాపక సిబ్బంది హరిబాబు, సాలార్, సురేంద్ర రెడ్డి, నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా జల సంరక్షణపై
# అవగాహన కార్యక్రమం

### : ఎంపీడీవో కుళాయమ్మ

**వేంపల్లె ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జల హారతి– జల సంరక్షణ మీద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్



తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో కుళ్లాయమ్మ మాట్లా డుతూ ప్రపంచవ్యాప్తంగా నీటి కొరత ప్రధాన సమస్యగా మారుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నీటి విలువను గ్రహించి, దానిని సమర్థ వంతంగా వినియోగించుట అత్యవసరమని, ఈ విషయం పట్ల అవగాహన కలిగి, మిగిలిన వారికి అవగాహన కలిగించాలని తెలియజేశారు. పంచాయతీ కార్యదర్శి ఏమిరెడ్డి నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ సమాజంలో నీటి ప్రాముఖ్యతను తెలియజేయుటకు జల సంరక్షణ పై అవగాహన పెంపొందించుట లక్ష్యముగా జల హారతి కార్యక్రమం ఏర్పాటు చేసి, సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలని, విభిన్న ఉదాహరణల ద్వారా వివరించారు. ఎస్ ఏ –ఎస్ ఏ కోఆర్డినేటర్ డాక్టర్. ఎం. ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా ఎదురయ్యే ప్రధాన సమస్యలలో ముఖ్యమైనది నీరు. కావున నీటిపై అవగాహన కలిగి మనము, మనతో పాటు భావితరాలను జాగృతం చేయవలసిన బాధ్యత మన అందరి మీద ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, పంచాయతీ సిబ్బంది ,విద్యార్థినీ విద్యార్థులు జల సంరక్షణ ప్రతిజ్ఞ చేశారు.

# పారిశుద్ధ్యం లోపిస్తే కఠిన చర్యలు

## ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు

**మహానంది ఏప్రిల్ 18సూర్య న్యూస్ :** మండలంలోని వివిధ గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపిస్తే కఠిన చర్యలు తప్పవని మండల ప్రత్యేక అధికారి( డి ఏ ఓ) నున్న వెంకటేశ్వర్లు శనివారం పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పర్యటించి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ముఖ్యంగా వేసవికాలం ఎండల తీవ్రత దృష్ట్యా తాగునీరు సౌకర్యంతో పాటు పారిశుద్ధ్యం సమస్యలు తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులపై ఉంటుందన్నారు. కుంటి సాకులు చెప్పి తప్పించుకోవాలని చూస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే గ్రామ ప్రత్యేక అధికారులు లేదా తమ దృష్టికి తీసుకుని వచ్చిన సమస్య పరిష్కరిస్తామన్నారు. ఇక్కడ పరిష్కారం కానీ వాటిని జిల్లా స్థాయి అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించ డానికి కృషి చేస్తామన్నారు. మండలంలోని బొల్లవరం, మసీదుపురం, బుక్కాపురం గ్రామ కార్యదర్శుల





వ్యవహార, పనితీరుపై మండల ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకుని వెళ్లినట్లు తెలుస్తుంది .. వీరి విషయం జిల్లా ఉన్నత అధికారులకు కూడా చేరిందని సమాచారం. ఏది ఏమైనా గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడానికి అందరూ సమిష్టి కృషి చేయాలని పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేయాలని మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దవౌలత్, మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోలు సంజీవ ,భార్గవిలత, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ పవన్ తదితరులు ఆయన వెంట పాల్గొన్నారు.

# విద్యార్థులకు సాయిఅమృత ఆదర్శం

**పార్వతీపురం ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** ఇష్టపడి చదివితే ఎంతటి ఫలితాలనయినా సాధించొచ్చని సాయిఅమృత నిరూపించిందని, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. ఇటీవల వెలువడిన ఇంటర్ మీడియట్ ఫలితాల్లో పార్వతీపురం పట్టణానికి చెందిన బెలగాం సాయిఅమృత 1000 మార్కులకు 987 మార్కులు సాధించి టాపర్గా నిలిచింది. ఈ మేరకు సాయిఅమృతను పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ సాయి అమృత సాధించిన ఈ ప్రతిభా విజయాన్ని పలువురు విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలన్నారు. భవిష్యత్లో సాయిఅమృత మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.' క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఈ స్థాయికి చేరుకోవడం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ విజయానికి తల్లిదండ్రులు, గురువుల ప్రోత్సాహం ఎంతో దోహదపడిందని ఎమ్మెల్యే అన్నారు. సాయిఅమృత భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కుటుంబానికి, ప్రాంతానికి గర్వకారణం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాయి అమృత తల్లిందండ్రులు, టిడిపి నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్య పరిష్కారమే ప్రజా దర్బార్

**పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**కోనసీమ/ఆలమూరు ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం ఆలమూరులో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు పాల్గొని మాట్లాడారు. ప్రతి అధికారి బాధ్యతతో, పారదర్శకంగా పని చేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తే ప్రజల సమస్యలకు సమగ్ర పరిష్కారం లభిస్తుందని తెలిపారు.ప్రభుత్వం ప్రజలకు మరింత దగ్గరగా ఉండాలని, వారి అవసరాలు, సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలనే సంకల్పంతోనే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా ప్రజలతో మమేకమై వారి నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 32 వినతులు స్వీకరించబడినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.





# కార్పొరేట్ విద్యకు సమానంగా ప్రభుత్వ బడులలో విద్యాబోధన

**ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ బడులకే పంపాలి**

**బడి పిలుస్తోంది కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన**

**హొలగుంద ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ బడులకే పంపి ప్రభుత్వం అందించే ఉచిత ఫలితాలను పొందాలని ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయ కమిటీ సభ్యులు సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండల ప్రజాపరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలితమ్మ ఉపాధ్యాయులు సూర్య తేజ ,వెంకటలక్ష్మి గ్రామస్తులతో కలిసి బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు ప్రభుత్వ బడులపై అవగాహన కల్పిస్తూ వారు తమ పిల్లలను ప్రభుత్వ బడులకే పంపాలని, ప్రస్తుతం కార్పొరేట్ విద్య తో సమానంగా ప్రభుత్వ బడులలో కూడా విద్యాబోధన మెరుగైందని, దీని ద్వారా ప్రభుత్వం అందించే ఉచిత పథకాల్లో తల్లికి వందనం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం ఉచిత పాఠ్య పుస్తకాలు ఉచిత యూనిఫాం తదితర వాటితో పాటు తల్లికి వందనం లాంటి పథకాలు కూడా పొందవచ్చునని అన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం ప్రభుత్వ బడును కూడా నాణ్యమైన బోధన అందించబడుతోందని బడి బయట పిల్లలను కూడా బడిలో చేర్పించాలని వారు సూచించారు.



# మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం మహిళలకు ద్రోహం చేసినట్లే

**ప్రతిపక్షాల వైఖరిపై జనసేన నేత దాసరి రవిశంకర్ మండిపాటు**

**వేంపల్లె ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ద్వారా ప్రతిపక్ష పార్టీలు దేశంలోని కోట్లాది మహిళల ఆకాంక్షలకు ద్రోహం చేశారని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్ మండిపడ్డారు. వేంపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహిళా సాధికారత దిశగా దేశం ముందుకు వేయాల్సిన చారిత్రాత్మక అడుగును ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభల్లో మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించే ఈ బిల్లు ఆమోదం పొందే అవకాశాన్ని ప్రతిపక్షాలు దూరం చేశాయని అన్నారు. మహిళా రిజర్వేషన్ అమలులోకి వచ్చి ఉంటే మహిళలకు గౌరవప్రదమైన స్థానం లభించేదని అభిప్రాయపడ్డారు. రానున్న రోజుల్లో అయినా మహిళా శక్తికి శాసనసభలు, పార్లమెంట్లలో తగిన స్థానం లభించాలని ఆయన ఆకాంక్షించారు. లోక్సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టిన చర్యను ఎన్డీఏ భాగస్వామ్య పక్షంగా జనసేన పార్టీ స్వాగతిస్తుందని తెలిపారు. ఈ బిల్లు ఆమోదం పొందినట్లయితే దేశవ్యాప్తంగా మహిళలు ఆనందించేవారని దాసరి రవిశంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నకృష్ణ రెడ్డి, నారాయణ, రామాంజనేయులు, శ్రీను, కృష్ణమోహన్, గంగన్న తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో గ్యాస్ సరఫరా లోపం... వినియోగదారుల ఆవేదన..!

**జగ్గంపేట ఏప్రిల్ 18సూర్య న్యూస్:** మండలం లోని వెంగాయం పురం, మల్లిసాల గ్రామాల్లో గృహ వినియోగ గ్యాస్ సరఫరా లోపం తీవ్ర సమస్యగా మారింది. నిత్యావసర వస్తువులలో ఒకటైన గ్యాస్ బండ కోసం మహిళలు, వృద్ధులు గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానిక వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారుల వివరాల ప్రకారం, గత మార్చి 8వ తేదీన గ్యాస్ బుక్ చేసినప్పటికీ ఇప్పటివరకు సరఫరా పూర్తిగా జరగలేదని తెలిపారు. శనివారం డోర్ డెలివరీ ఇస్తామని సమాచారం ఇచ్చినా ఆచరణలో మాత్రం వాహనాలు గ్రామాల్లోకి రాకపోవడంతో ప్రజలు నిరాశ చెందారు. గ్యాస్ బండలను తీసుకువచ్చిన వాహనాలు ఆర్ ఀ బి రహదారి పక్కన నిలిపి, అక్కడికే వినియోగదారులను పిలిచి అందజేసి వెళ్లిపోతున్నాయని పేర్కొన్నారు. దీంతో మహిళలు, వృద్ధులు ఎండను లెక్కచేయకుండా రోడ్డు పక్కన నిలబడి గ్యాస్ బండ కోసం ఎదురుచూడాల్సి వస్తోందని వాపోతున్నారు. డోర్ డెలివరీ సౌకర్యం లేకపోవడం వల్ల గ్యాస్ బండలను ఇంటికి మోసుకెళ్లడం కూడా కష్టసాధ్యమవుతోందని తెలిపారు.ఇక గ్యాస్ సరఫరాలో తీవ్ర జాప్యం కారణంగా వినియోగదారులు ఏజెన్సీల వద్దకు తిరుగుతూ గ్యాస్ కోసం పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయని అన్నారు. మరోవైపు, ఇంటికి సరఫరా చేయకపోయినా గ్యాస్ బిల్లుల్లో డెలివరీ చార్జీలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో బుక్ చేసిన గ్యాస్ బండలను నేరుగా వినియోగదారుల ఇంటికే చేరేలా చర్యలు తీసుకోవాలని, సరఫరా వ్యవస్థను క్రమబద్ధీకరించాలని జగ్గంపేట మండలంలోని గ్యాస్ వినియోగదారులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.





# తుమ్మలగుంటలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

**తిరుపతి-ఏప్రిల్ 18-సూర్య న్యూస్ :** తిరుపతి రూరల్ మండలము తుమ్మలగుంట గ్రామపంచాయతీలో శనివారం ఉదయం "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పంచాయితీలో పరిశుభ్రంగా ఉంచుతామని ప్రమాణము చేయించడమైనది.తరువాత పంచాయతీ పరిధిలో వీధులను శుభ్రపరిచి, పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ నిషేధం, తదితర విషయాలు పైన అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు బిరుదాల భాస్కర్ రెడ్డి, తుమ్మలగుంట యంపిటిసి వై.బుజ్జమ్మ, టిడిపి నాయకులు ఓ. కేశవులు శెట్టి, జి.సుబ్రహ్మణ్యం, ఎస్. వెంకటేష్ నాయుడు, మాజీ ఎంపీటీసీ ఎస్. సరస్వతి, పి.మనోహర్, టి.లక్ష్మీనారాయణ, యోగానంద రెడ్డి, అరుణ్ కుమార్, మోహన్,ఎ యన్ యం,మహిళా పోలీస్, వినయ్ కుమార్, చత్రపతి, పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది ,గ్రామస్తులు పాల్గొన్నారు.






# మండల ముస్లిం సోదరుల సమస్యలను పరిష్కరించాలి

**హోళగుంద ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మండలంలోని ముస్లిం మైనారిటీ సోదరుల సమస్యలను పరిష్కరించాలని మండల మైనారిటీ అధ్యక్షుడు ముల్ల మోయిన్, మండల మైనారిటీ ప్రధాన కార్యదర్శి,యువ నాయకుడు అబ్దుల్ రహిమాన్ లు శనివారం నంద్యాలలో మైనారిటీ శాఖమంత్రి ఎంఎండి ఫరూక్ తనయుడు మరియు టిడిపి రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫయాజ్ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. నియోజకవర్గంలోని టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ ఆదేశాల మేరకు మండలంలోని మైనారిటీల సమస్యలను టిడిపి రాష్ట్ర నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ దృష్టికి తీసుకో వెళ్ళామన్నారు. మండల కేంద్రంలోని స్థానికంగా ఉన్న ముస్లిమ్స్ స్మశాన వాటికకు ప్రహరీ గోడ లేక మైనారిటీ ప్రజలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని కావున వెంటనే ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని వారు కోరారు. ఇందులో భాగంగానే మండలంలోని పలు మైనారిటీల సమస్యలపై వారు వినతి పత్రాన్ని సమర్పించారు. ఇందుకు స్పందించిన మైనారిటీ రాష్ట్ర నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ త్వరలోనే మైనారిటీ నాయకుల సమస్యలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ప్రస్తుతం ఆలూరు నియోజకవర్గంలో ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి మరియు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ లు ఎప్పటికప్పుడు నియోజకవర్గంలోని సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరిస్తున్నారని కూడా తెలిపారు. ఎందుకు వారిని హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# స్వయం శక్తితో ప్రతి మహిళ ఆదాయాన్ని సమకూర్చుకోవాలి

**విఓఏలకు 5జి స్మార్ట్ ఫోన్లో చెక్కుపంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**పార్వతీపురం ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** మహిళల సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, స్వయం శక్తితో ప్రతి మహిళా ఆదాయాన్ని సమకూర్చుకోవాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. శనివారం పార్వతీపురంలో గల శుభమస్తు కళ్యాణ మండపంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ఆధ్వర్యంలో గ్రామ సంఘాల సహాయకులకు(వీఓఏ) 5జీ స్మార్ట్ఫోన్లను 21 మంది లబ్ధిదారులకు అందించారు. 24 లక్షల 50 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి పటిష్టమైన పునాదులు వేస్తున్నాయని, మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని, మహిళలకు పెద్దపీట వేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు. మహిళలంతా మహారాణులని, మహిళలు ఒక యాంత్రీకరణగా తయారవ్వాలని తద్వారా తమ కుటుంబాలను బాగు చేసుకోవాలని అన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ ద్వారా ఈరోజు 21 మంది మహిళలు స్వయం ఉపాధి చెక్కులు తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ఆ డబ్బులను మహిళలు సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి పొందాలని అన్నారు. ఈ డబ్బులు ప్రతి మహిళ ఎకౌంటుకు జమ చేయడం జరిగిందని అన్నారు. ఈ డబ్బులు ఉపయోగించి వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటే మరో 10 మందికి మీరంతా ఆదర్శప్రాయులు అవుతారని అన్నారు. దీనికి స్పందించిన మహిళలు మాట్లాడుతూ మాకు ఇటువంటి ఆర్థిక సహాయం అందడానికి కారుకులైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్వతీపురం నియోజకవర్గ శాసనసభ్యులు బోనెల విజయచంద్రకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఆయన మాటలకు కట్టుబడి ఉండి మేమంతా ఈ ప్రభుత్వ ఆర్థిక సహాయంతో పలువురికి ఉపయోగపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు గొట్టాపు వెంకట నాయుడు, డిఆర్డిఏ ఏపీడి జయశ్రీ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.





# నేడుమండల కేంద్రం లో విద్యుత్కు అంతరాయం

**హుకుంపేట ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో మే నెలలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ మొదకొండమ్మ జాతర ఏర్పాటులో భాగంగా విద్యుత్తు లైనుకు అడ్డుగా ఉన్నటువంటి చెట్లు కొమ్మలు తొలగించే కార్యక్రమం చేపట్టానున్నారు ఈ పనుల దృష్ట్యా. ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5:00 వరకు హుకుంపేట మండల కేంద్రంలో విద్యుత్తు సరఫరా పూర్తిస్థాయిలో నిలిపివేయబడుతున్నట్లుఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.జాతరలో ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ్ కమిటీ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు కావున గ్రామ ప్రజలు వ్యాపారస్తులు అందరు సహకరించవలసిందిగా వారు కోరారు.



# జలసంరక్షణ మనందరి బాధ్యత –ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి ఏప్రిల్ 18సూర్య న్యూస్ :** జల సంరక్షణ మనందరి బాధ్యత అని, ఆ దిశగా అందరూ కృషి చేయాలని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా శనివారం చెన్నారెడ్డి కాలనిలోని కృష్ణమ నాయుడు పుష్కరిణి జలధార – జల హారతి కార్యక్రమాన్ని నిర్వహించి హారతులు సమర్పించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి శనివారం రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు జలధార – జల హారతి కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రతి శనివారం ఒక నినాదంతో ముందుకు వచ్చి ప్రజల్లో శుభ్రతపై చైతన్యం కలిగితున్నామని తెలుప్పారు. ఈ నెల వర్షపు నీటి పరిరక్షణ, ఇంకుడు గుంతల ఏర్పాటు, భూగర్భ జలాల పరిరక్షణ పై ప్రజలకు అవగహన కల్పిస్తున్నామని తెలిపారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర లో అందరూ భాగస్వాములై పరిసరాల పరిశుభ్రతతో పాటు ఇండ్లు కూడా శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అదనపు కమిషనర్ శారదా దేవి మాట్లాడుతూ నీటి పరిరక్షణతో మానవ మనుగడ సాధ్యమని, నీరు ఎక్కడ అందుబాటులో ఉంటే అక్కడ అభివృద్ధి జరిగితుందని తెలిపారు. భూగర్భ జలాల పెంపు, వర్షపు నీటిని నిల్వ చేసేందుకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వీటిపై అవగాహన కల్పిస్తూ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కృష్ణమ నాయుడు పుష్కరిణిలో జలధార – జలహారతి కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. వేసవిలో నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, మాజీ డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, నరేంద్ర, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# గోరంట్లలో ఘనంగా జలం-జీవం కార్యక్రమం

**గోరంట్ల ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలో శనివారం స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. గోరంట్ల మేజర్ పంచాయతీ వినాయక నగర్‌లో



స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జలం-జీవంఅనే ప్రధాన నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండలం స్పెషల్ ఆఫీసర్ సమత ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జలం--జీవం సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా వ్యాప్తి చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్తుల్లో అవగాహన పెంచే దిశగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షులు బెల్లల చెరువు చంద్ర, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు డి ఉమాశంకర్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, నిమ్మల శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి సంజయ్ నాయక్, హౌసింగ్ ఏఈ గణేష్, మైనారిటీ నాయకులు అజముతుల్లా, ఈశ్వర్, రోహిత్, శ్రీశైలం, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## జననేత వైకుంఠం శివప్రసాద్‌కు

# జన్మదిన శుభాకాంక్షలు

**తెలుగు యువత మండల అధ్యక్షులు బకాడి వీరేష్**

**హోళగుంద ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో శనివారం ఆలూరు మాజీ ఇంచార్జి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ జన్మదిన వేడుకలను



తెలుగు యువత మండల అధ్యక్షులు బకాడి వీరేష్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో మండల కన్వీనర్ డాక్టర్ సుబ్బయ్య ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లను, శీతల పానీయాలను పంపిణీ చేశారు. కేకును కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు తినిపించి వైకుంఠం శివప్రసాద్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనంగా వైకుంఠం శివప్రసాద్ నిలిచారని ఇలాంటి నాయకత్వం ఆధ్వర్యంలో తాము పార్టీ అభివృద్ధికి పనిచేస్తుండటం తమ భాగ్యమని అన్నారు. అంతేకాకుండా వైకుంఠం శివప్రసాద్ నాటినుండి నేటి వరకు పార్టీ పటిష్టతను కాపాడుతూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్నారని అన్నారు. అలాగే టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి కూడా పార్టీ కార్యకర్తల కు సమానంగా చూస్తూ ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్నారని ఇలాంటి నాయకత్వంలో తాము పని చేయటం తమకు దక్కిన భాగ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ దుర్గయ్య, వైకుంఠం యువసేన ల్యాబ్ గిరి,వలి భాష, ఐ టి డి పి క్లస్టర్ ఇంచార్జి వీరేంద్ర, అసెంబ్లీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాదర్ బాషా, జె సురేష్, పలు అనుబంధ సంస్థల నాయకులు తరుణ్,రారాజు సిద్ధూ, ఐకల్ మల్లి, వైద్యులు డాక్టర్ న్యూటన్ సిబ్బంది, డీలర్ శేశిరెడ్డి, చాకలి నాగేంద్ర వాల్మీకి శీను శివప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

**మద్దికేర గ్రామం:–** టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ జన్మదిన వేడుకల సందర్భంగా ఆలూరు మండల ప్రధాన కార్యదర్శి కొమ్ముురాజు, కురువల్లి గ్రామ అధ్యక్షుడు మల్లయ్య, ఐటిడిపి నాయకులు బెట్టింగ్ రాజ్ తదితరులు శనివారం మద్దికేర లోని శ్రీ శివజ్యోతి వృద్ధాశ్రమంలో ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుత రాజకీయంలో నాయకులకు దిశా నిర్దేశం చేస్తూ రాజకీయ రంగంలో ఎలా ఉండాలో అందరికీ చెప్పిన రాజనీతిజ్ఞుడుగా వైకుంఠం శివప్రసాద్ ఎదిగారని వారు అన్నారు.

## 500 రూ రాహు కేతు పూజలు రద్దు

# సరైనది కాదు :బిజెపినేతలు

**శ్రీకాళహస్తి ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ సూచనలు మేరకు సామాన్య భక్తుల 500 రూ రాహుకేతు పూజలు కొనసాగించమని శ్రీకాళహస్తీశ్వరా స్వామీవారి





దేవస్థానం కార్యనిర్వాహణాధికారి బి కె వెంకటేశులు కి శ్రీకాళహస్తి బీజేపీ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. రెండు రోజులు క్రితం దేవస్థానం పాలకమండలి సమావేశంలో 500 రూ రాహుకేతు పూజలను రద్దు చేయడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకించారు, శ్రీకాళహస్తి దేవాలయం రాహుకేతు పూజలకు ఒక ప్రత్యేక స్థానం కలదు. ఇక్కడ రాహుకేతు పూజలు చేసుకొంటే కష్టాలు తీరుతాయని, అన్ని మంచి ప్రయోజనాలు జరుగుతాయని భక్తుల విశ్వాసం,ప్రస్తుతం పేద భక్తుల కోసం 500 రూ మధ్యతరగతి వారికి 750, 1500 ధనికుల కోసం 2500, 5000 రూ.లు రాహుకేతు పూజ టికెట్లు అమల్లో కలవు,మొన్న జరిగిన బోర్డు సమావేశంలో పేద భక్తుల 500 రూ రాహుకేతు పూజలను రద్దు చేయాలని నిర్ణయాలు చేయడం సరైనది కాదని, దాన్ని ఉపసంహరించుకోవాలని బీజేపీ నేతలు ఈఓ ని కోరుతూ లేని పక్షంలో తమ పార్టీ సనాతన ధర్మం కోసం సామాన్య భక్తులు కోసం తమ ప్రయత్నం నిరంతరం కొనసాగుతోందని ఈఓ కి విన్నవించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ హరీష్ రెడ్డి, బిజెపి శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు బాగిర్తి వెంకటేష్, చిలకా రంగయ్య, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రజ్ఞాశ్రీ, ఉపాధ్యక్షురాలు రామ్ ఉమా సింగ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కోనేటి అయ్యప్ప, జీవి అమర్నాథ్, తానికొండ్ల భరత్ నాయుడు, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, మద్దు వాసు యాదవ్, ఇమ్మిడిశెట్టి మోహన్, ఫ్లెక్సీ కృష్ణారెడ్డి, కొండమిట్ట రవి, చెందు, యశ్వంత్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభం అయిన....

# చందనోత్సవ కళ్యాణ మహోత్సవం

**పార్వతీపురం ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** పట్టణంలోని కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనృహసింహ స్వామి వారి చందనోత్సవ కళ్యాణ







మహోత్సవం ఘనంగా శుక్రవారం ప్రారంభం అయ్యింది. ఐదు రోజులు పాటు జరిగే ఈ కళ్యాణ మహోత్సవంలో ఉదయం నుంచే భక్తులు బారులు తీరి స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తిరుపతి ప్రసాద్ పండా, గణపతి ప్రసాద్ పండా,సాయికుమార్ పండా భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ఐదు రోజులు శ్రీ లక్ష్మీనృహసింహ స్వామి వారికి భక్తుల గోత్ర నామములతో చందనాభిషేకం, ప్రత్యేక ఉత్సవ పూజలు జరుపబడునని వివరించారు. భక్తులు తమ పేర్లను ముందుగా నమోదు చేసుకుంటే వారి గోత్ర నామములతో ప్రత్యేక పూజలు జరిపిస్తామని వివరించారు. సోమవారం అక్షయ తదియ నాడు ఉదయం 6 గం,, నుంచి సాయంత్రం 6 గం,, వరకు స్వామివారి నిజరూప దర్శనం ఉంటుందని తెలిపారు. ఆలయమునకు వచ్చే భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి స్వామివారిని దర్శించుకోవాలని, సంస్కృతి, సంప్రదాయాలకు యువత పెద్ద పీఠ వేయాలని కోరారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం పర్యటన సందర్భంగా నిర్వహించిన

# స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**నిడదవోలు అభివృద్ధి దిశగా వేగం**

**- బూరుగుపల్లి శేషారావు -కందుల దుర్గేష్ పాత్ర**

**నిడదవోలు ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధి దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తుండగా స్థానికంగా తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్





బూరుగుపల్లి శేషారావు చురుకైన పాత్ర పోషిస్తున్నారని పలువురు నాయకులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా నిర్వహించిన 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో అభివృద్ధి పనుల పురోగతి స్పష్టమైంది. మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీఎం పాల్గొని పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా శేషారావు స్థానిక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ముందుండి పని చేసినట్లు పార్టీవర్గాలు తెలిపాయి. నియోజకవర్గంలోని మౌలిక సదుపాయాల మెరుగుదల, రహదారుల అభివృద్ధి, డ్రైనేజ్ వ్యవస్థ పటిష్టత వంటి అంశాల్లో ఆయన కృషి స్పష్టంగా కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు. గత 21 నెలల్లో రూ.500 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనుల్లో పట్టణానికి రూ.151 కోట్ల నిధులు కేటాయించడం గమనార్హం. ఈ పనుల అమలులో శేషారావు సమన్వయం కీలకంగా మారిందని అధికారులు చెబుతున్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది. ఇదిలా ఉండగా, నిడదవోలు--తాడేపల్లిగూడెం రహదారి, కంసాలిపాలెం--మాధవరం వంతెన పునర్నిర్మాణం, చినకాశి రేవు వంతెన నిర్మాణం, బస్టాండ్ ఆధునికీకరణ వంటి కీలక అంశాలను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సీఎం పర్యటనతో పట్టణంలో కొత్త ఉత్సాహం నెలకొనగా, స్థానిక నాయకత్వం సమన్వయంతో అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మరమ్మతులకు నోచుకోని చేతి పంపు

**సీతారామపురం ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** మండలంలోని పొలంగారి పల్లి సెంటర్ వద్ద ఉన్న మంచినీటి చేతిపంపు గత కొద్దిరోజులుగా మరమ్మత్తులకు గురైంది. కొన్ని రోజులుగా



మంచినీటి చేతిపంపులు పనిచేయడం లేదని స్థానికులు వాపోతున్నారు. నిత్యం వందల మంది ప్రయాణికుల దాహార్తిని తీర్చేదని అధికారులకు తెలిపినా ఎటువంటి స్పందన లేదని గ్రామస్తులు వాపోతున్నారు. వేసవికాలంలో మంచినీటి కొరత ఉండడంతో ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## జిల్లాలో బాల్యవివాహాలు, టీనేజీ ప్రెగ్నెన్సీలను

# పూర్తిగా నివారించాలి

**బాల్యవివాహాలు చేస్తే బాధ్యులైన వారికి లక్ష రూపాయల జరిమానా,**

**రెండు సంవత్సరాల కారాగార శిక్ష : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**

**కర్నూలు( కలెక్టరేట్) ఏప్రిల్ 18సూర్య న్యూస్ :** జిల్లాలో టీనేజ్ ప్రెగ్నెన్సీ, బాల్య వివాహాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను





ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో టీనేజ్ ప్రెగ్నెన్సీ, బాల్య వివాహాల నివారణ పై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంకా బాల్యవివాహాలు, టీనేజీ ప్రెగ్నెన్సీ లు నమోదు అవుతున్నాయని, వీటిపై నిరంతరం నిఘా ఉంచి పూర్తిగా అరికట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సచివాలయ మహిళా పోలీస్,ఏఎన్ఎం,ఆశ సిబ్బంది వారి పరిధిలో కౌమార దశలో ఉన్న బాలికలను వారి తల్లిదండ్రులతోనూ సంప్రదిస్తూబాల్య వివాహాలు చేయకుండా, టీనేజ్ గర్భం దాల్చకుండా వారికి సరైన సూచనలు చేయాలని,ఇందువల్ల జరిగే ఉండాలని, దుష్పరిణామాలను వివరించాలని ఆదేశించారు. బాల్య వివాహాలు చేస్తే బాధ్యులైన వారికి లక్ష రూపాయల జరిమానా, రెండు సంవత్సరాల కారాగార శిక్ష ఉంటుందని, బాల్య వివాహాలు చేసిన వారికి బాల్య వివాహ చట్ట ప్రకారం శిక్ష కాకుండా, నిర్భయ చట్టం కూడా అమలు చేస్తారని,కేసు బుక్ చేస్తే బెయిల్ కూడా రాదని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 361 పాఠశాలలలో బాలికలతో సఖ్యతతో ఉండే మహిళా టీచర్ (ఫ్రెండ్లీ టీచర్ ) ను నోడల్ అధికారిగా ఏర్పాటు చేసుకుని, బాల్య వివాహాలు జరగకుండా అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకావాలని డీఈవో సుధాకర్ ను ఆదేశించారు.. ప్రతి పాఠశాలలో చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 ను ఏర్పాటు చేయించాలన్నారు. అలాగే పాఠశాలల్లో బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించాలన్నారు. అలాగే అబ్బాయిలకు ఫోక్సో చట్టం గురించి పోలీసు అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అమ్మాయిలు చిన్న వయసులోనే గర్భం దాల్చడం వలన జరిగే నష్టాలనుఇబ్బందులను కర్నూలు జిల్లా వైద్య విద్యార్థినుల ద్వారా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్వో, జిజిహెచ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు. బాల్య వివాహాలు జరగకుండా, టీనేజీ ప్రెగ్నెన్సీలు నమోదు కాకుండా చైతన్యం తీసుకు వచ్చేలా కళాజాత బృందాలను, బాల్య వివాహ ముక్త్ భారత్ ప్రచార రథము, సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఐసిడిఎస్ పిడి విజయ ను ఆదేశించారు. అమ్మాయిలకు,అబ్బాయిలకు విడివిడిగా సెక్స్ ఎడ్యుకేషన్ పై అవగాహన కల్పించే కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి జూలై నెలలోపు కార్యాచరణ తీసుకురావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో కర్నూలు సర్వజన ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు ,డిసిహెచ్ఎస్ డాక్టర్ జఫ్రుల్లా, డిఎం హెచ్ ఓ డాక్టర్ కామేశ్వరరావు, ఐ సి డి ఎస్ పిడి విజయ మెడికల్ కాలేజ్ గైనకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ సావిత్రి సుధాకర్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, మలేరియా ఆఫీసర్ డాక్టర్ నూకరాజు, ఆదోని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నాగరాజు, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## జూనియర్ ఇంటర్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన...

# విద్యార్థులకు ఘనంగా సన్మానం

**హోళగుంద ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ నందు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల బృందం ప్రిన్సిపల్ ప్రవీణ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో 3 మూడు కళాశాలలతో పాటు తమ కళాశాల కూడా జిల్లాలోనే జూనియర్ ఇంటర్ నందు ఎంపీసీ విభాగంలో మొదటి స్థానంలో ఉందని ఎందుకు తాను గర్వపడుతూ, ఉత్తమ ప్రతిభ కనబరిచిన జూనియర్ ఇంటర్ ఎంపీసీ నందు 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించి జిల్లాలోనే మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాడని, విద్యార్థి ఎస్ఎస్ సందేశ్ ను ప్రత్యేకంగా శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారి తల్లిదండ్రులకు కూడా అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఉత్తమ ప్రతిభ





కనబరిచి కళాశాల టాపర్ గా నిలిచిన సీనియర్ ఇంటర్ బైపీసీ విద్యార్థిని సి ముస్కాన్ మరియు వారి తల్లిదండ్రులను సైతం కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. మిగతా విద్యార్థులు కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని పరీక్షలు అంటే భయపడుతూ కాకుండా ఇష్టంగా చదివి మంచి ఫలితాలను సాధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కళాశాల టాపర్ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 19 ఏప్రిల్, 2026

## జగనన్న గెలుపును
# ఎవరూ ఆపలేరు..!

**వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత**

**నెల్లూరు/పెళ్లకూరు ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వంలో అరాచకాలు పెరిగిపోయాయని, రాజకీయ కక్షసాధింపు చర్యలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దీటుగా ఎదుర్కొంటుందని పార్టీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత స్పష్టం చేశారు. శనివారం తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం, పెళ్లకూరు మండలం, చిల్లకూరు గ్రామంలో ఆమె పర్యటించారు. ఇటీవల అక్రమ కేసులో అరెస్టయిన నెల్లూరు జిల్లా మాజీ కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఇంటికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కాకాణి పూజిత మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం రాక్షస పాలన నడుస్తోంది. వైఎస్ఆర్ సీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేసేందుకు ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోంది. సత్యనారాయణ రెడ్డి ఏ తప్పూ చేయలేదు, అందుకే ఆయన కుటుంబ సభ్యులు ఎంతో ధైర్యంగా ఉన్నారు. న్యాయమే గెలుస్తుంది, ఆయన త్వరలోనే బెయిల్ పై వస్తారు. ప్రజల పక్షాన వైఎస్ఆర్ సీపీ ప్రైవేటీకరణ ముసుగులో కూటమి నేతలు ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని ఆమె ఆరోపించారు. ఒకవేళ వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు అడ్డుకోకపోతే ఆంధ్ర రాష్ట్రాన్ని ముక్కలు చేసి పక్క రాష్ట్రాలకు అమ్మేసేవారని ఎద్దేవా చేశారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా జగనన్న బాటలో నడిచే సైనికులు జైళ్లకు, కేసులకు భయపడరని ఆమె హెచ్చరించారు. అక్రమ కేసులతో నాయకులను ఇబ్బంది పెట్టడం ద్వారా ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. ప్రైవేటీకరణ పేరుతో జరుగుతున్న ప్రజా ఆస్తుల దోపిడీని ప్రజలంతా గమనిస్తున్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల హృదయాల్లో దేవుడిలా కొలువై ఉన్నారు. 2029లో మళ్ళీ వైఎస్ఆర్ సీపీ అధికారంలోకి రావడం, జగనన్న ముఖ్యమంత్రి కావడం ఖాయం. చివరగా, ఎన్ని కుతంత్రాలు చేసినా రాబోయే ఎన్నికల్లో జగనన్న ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరని, కాలచక్రం తిరిగినప్పుడు కూటమి నేతలు తమ తప్పులకు సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని కాకాణి పూజిత పేర్కొన్నారు.





## పోషణ్ పక్వాడలో...
# పిల్లల ఆట ఆధారిత విద్య

**ఆళ్లగడ్డ ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని ఓబులంపల్లి గ్రామంలో శనివారం నాడు పోషణ పక్వాడ కార్యక్రమంలో ఓబులంపల్లి మూడవ అంగన్వాడి





కేంద్రం నందు ఆట ఆదరిత విద్యలో భాగంగా పిల్లల చేత ఆటలు మరియు ఆక్టివిటీస్ చేయించడం జరిగింది ఆటల ద్వారా యాక్టివిటీస్ ద్వారా పిల్లలలో ఏదో అభివృద్ధి జరుగుతుంది మరియు అదేవిధంగా సమగ్ర అభివృద్ధికి పునాది వేయగలం పిల్లలు ఆటలు అంటే యాక్టివిటీస్ అన్నా చాలా శ్రద్ధ చూపిస్తారు మరియు అదే విధంగా ఉత్సాహంగా ఆడటానికి ముందుకు వస్తారు పూర్వ ప్రాథమిక విద్య అంటేనే ఆట ఆటల ద్వారా పిల్లలకు విద్యను బోధించడం మరియు 0నుండి6 సంవత్సరాల పిల్లలలో మెదడు అభివృద్ధి 80% ఉంటుంది కాబట్టి పిల్లలు ఏదైనా ఈ వయసులో త్వరగా నేర్చుకుంటారని సూపర్వైజర్ పార్వతి తెలియజేశారు. తర్వాత ఓబులంపల్లి అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులు మరియు స్టాక్ వెరిఫై చేయడం అయినది మరియు అదేవిధంగా పిల్లలకు అందించే పోషక ఆహార పదార్థాల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్వాడి టీచర్లకు మరియు ఆయాలకు సూపర్వైజర్ పార్వతి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు మరియు అంగన్వాడి టీచర్ మరియు ఆయా పాల్గొనడం జరిగింది.

## పేదలను ఆదుకోవడమే...
# ముఖ్యమంత్రి ధ్యేయం.. ఎమ్మెల్యే

**నందికొట్కూర్ ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** రాష్ట్రంలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం సీఎం ఎఫ్ ఆర్ సహాయ నిధి నుండి



పేదలను ఆదుకోవడం ధ్యేయమని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య అన్నారు. శనివారం పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన రోగాల బారిన పడి ఆర్థికంగా నష్టపోయిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే జయసూర్య స్వయంగా బాధితుల ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో హాస్పిటల్ కి వెళ్లి వైద్య ఖర్చులతో ఆర్థికంగా నష్టపోయిన వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం పట్టణానికి చెందిన సైదునిసా కు రూ 41,136లు, కే సులోచన కు రూ 20,460లు, శెట్టి సతీదేవి కి రూ 11,0084లు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మం జూరైన చెక్కులను అందజేశారు. అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, షేక్ జమీల్, లక్ష్మీ ప్రసన్న రెడ్డి, డాక్టర్ వనజ,సింగిల్ విండో చైర్మన్ మూర్తుజావలి, మల్లికార్జున్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచవ్యాప్తంగా మన సత్యసాయి జిల్లాకు చేనేత విభాగంలో
# ఎంతో గుర్తింపు వచ్చింది- జిల్లా కలెక్టర్







**ధర్మవరం ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :**

చైనా దేశంలోని బీజింగ్ మరియు గ్యాంగ్జు నగరాలలో జరిగిన వసంతమేళా–2026 అను కార్యక్రమం నందు, ధర్మవరం నుంచి ఒక చేనేత మగ్గమును తీసుకుని వెళ్లి, అక్కడ చైనా దేశస్థులకు మన నాగరికతలో భాగమైనటువంటి చేనేత మగ్గమును ఏర్పాటుచేసి మన పనితనాన్ని ప్రదర్శించి, ధర్మవరం చేనేతను ఎంతో గుర్తింపు తెచ్చినటువంటి జాతీయ అవార్డు గ్రహీత డిజైనర్ జూజారే నాగరాజును వారి గృహమునందు బొకే, శాలువాలతో ఎంతో ఘనంగా కలెక్టర్ సత్కరించారు. మరుగున పడుతున్న చేనేత పరిశ్రమను మీలాంటి కళాకారుల వలన ఎంతో అభివృద్ధి చెంది మన ధర్మవరంను మరియు సత్యసాయి జిల్లాను ఉన్నత స్థానంలో నిలపవలెనని కలెక్టర్ గారు నాగరాజును తెలిపారు. కంప్యూటర్ నందు డిజైనింగ్ చేసే విధానశీ, డిజైన్స్ గ్రాఫ్, డిజైన్స్ ప్రింటింగ్, మున్నగు విషయాలు కలెక్టర్ గారు డిజైనర్ నాగరాజు నుంచి తెలుసుకున్నారు. ధర్మవరం పట్టు చీరల, పట్టు శాలవాల ప్రత్యేక విశిష్టతలను డిజైనర్ నాగరాజు కలెక్టర్ కి విశదీకరించి తెలిపారు ఈ కార్యక్రమం నందు తెలుగుదేశం పార్టీ చేనేత అధ్యక్షులు పరిసే సుధాకర్, కమతం కాటమయ్య, చేనేత అధికారులు సుబ్బానాయుడు, శీనా నాయక్,ధర్మవరం తహసిల్దారు, మున్సిపల్ కమిషనర్,రెవెన్యూ డిపార్మెంట్ వారు, చేనేత కార్మికులు చిప్పల మార్కండేయ,తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో...
# సీఐ శేఖర్‌కు ఎస్పీ ప్రశంస

**గోరంట్ల ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల నియంత్రణలో మెరుగైన పనితీరు కనబరిచిన గోరంట్ల సీఐ బోయ శేఖర్‌ను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అభినందించారు. జిల్లాలో నేరాల నియంత్రణలో భాగంగా పోలీసు శాఖ చేపడుతున్న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు క్రమంతప్పకుండా నిర్వహించ బడుతున్నాయి. ఈ నేపథ్యంలో గోరంట్ల పరిధిలో అనేక డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను గుర్తించి వాటిని విజయవంతంగా ఛేదించిన సీఐ బోయ శేఖర్ సేవలను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ప్రశంసించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంలో చూపిన క్రమశిక్షణచొరవకు గుర్తింపుగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్పీ సతీష్ కుమార్ చేతుల మీదుగా సీఐ బోయ శేఖర్‌కు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నియంత్రణ కీలకమని ప్రజలు చట్టాలను గౌరవించి బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పోలీసులు నిరంతరం తనిఖీలుకొనసాగిస్తూనేరాల నియంత్రణలో మరింత కట్టుదిట్టంగా పనిచేయాలని పేర్కొన్నారు. పోలీసుల కృషితోనే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని ఇలాంటి అధికారులను ప్రోత్సహించడం ద్వారా మరింత మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.



## మున్సిపల్ కార్యాలయంలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై
# అవగాహన కార్యక్రమం

**మిర్యాలగూడ ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ కుమార్,నల్గొండ జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, కమిషనర్ జి శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ కుమార్ మాట్లాడుతూ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ద్వారా చిన్న వ్యాపారులు పొందగల ప్రయోజనాల గురించి వివరించారు. టీఎంసీ మెప్మా పి బక్కయ్య మాట్లాడుతూ మహిళా సంఘాల పాత్రను వివరించారు. స్థానిక వ్యాపారులకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈడీసీ మేనేజర్ శ్రీ జి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ విధానం అవసరమైన పత్రాలు,దాని ప్రయోజనాలను వివరంగా తెలియజేశారు. ఈడీసీ అసిస్టెంట్ మేనేజర్ శ్రీ పి. హార్షవర్ధన్ కార్యక్రమాన్ని సమన్వయం చేసి పాల్గొన్న వారికి మార్గదర్శకత్వం అందించారు. ఈ కార్యక్రమంలో మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీనివాస,డిఇఓ సతీష్ టి ఎల్ ఎఫ్ అధ్యక్షులు అరుణ, అనిత, ఎస్ ఎల్ ఎఫ్ అధ్యక్షులు సోమీదేవి పాశం పద్మ, మెప్మా ఆర్ పేలు చంద్రకళ,అనిత, ఝాన్సీ, లక్ష్మి ,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయంలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై
# అవగాహన కార్యక్రమం

**మిర్యాలగూడ ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ కుమార్,నల్గొండ జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, కమిషనర్ జి శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ కుమార్ మాట్లాడుతూ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ద్వారా చిన్న వ్యాపారులు పొందగల ప్రయోజనాల గురించి వివరించారు. టీఎంసీ మెప్మా పి బక్కయ్య మాట్లాడుతూ మహిళా సంఘాల పాత్రను వివరించారు. స్థానిక వ్యాపారులకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈడీసీ మేనేజర్ శ్రీ జి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ విధానం అవసరమైన పత్రాలు,దాని ప్రయోజనాలను వివరంగా తెలియజేశారు. ఈడీసీ అసిస్టెంట్ మేనేజర్ శ్రీ పి. హార్షవర్ధన్ కార్యక్రమాన్ని సమన్వయం చేసి పాల్గొన్న వారికి మార్గదర్శకత్వం అందించారు. ఈ కార్యక్రమంలో మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీనివాస,డిఇఓ సతీష్ టి ఎల్ ఎఫ్ అధ్యక్షులు అరుణ, అనిత, ఎస్ ఎల్ ఎఫ్ అధ్యక్షులు సోమీదేవి పాశం పద్మ, మెప్మా ఆర్ పేలు చంద్రకళ,అనిత, ఝాన్సీ, లక్ష్మి ,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## చటర్జీనగర్ లో కార్డెన్ అండ్ సెర్చ్
# తనికిలు నిర్వహించిన సిఐ ఇబ్రహీం

**శ్రీకాళహస్తి ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** శ్రీకాళహస్తి డి.ఎస్.పి నరసింహమూర్తి ఆదేశాల మేరకు ఆపరేషన్ వజ్ర ప్రహర్ కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని చటర్జీ నగర్ నందు రూరల్ CI G. ఇబ్రహీం మరియు ఎస్సై. సి .వెంకటేశ్వర్లు తమ సిబ్బంది తో కార్డెన్ అండ్ సెర్చ్ ప్రోగ్రాం చేసి గంజాయి గురించి అనుమానితుల ఇండ్లను మరియు అనుమానితులను సోదా చేసి 10 రికార్డ్స్ లు లేని మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకుని చటర్జీ నగరు నందలి ప్రజలను అందరిని గంజాయి గురించి మరియు రోడ్డు ప్రమాదాల గురించి మరియు క్రైమ్ ఎగైనెస్ట్ విమెన్ గురించి ఒక అవగాహన ప్రోగ్రాం పెట్టడం జరిగినది.





# అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

## 36వ వార్డు పెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే

**కావలి 18 ఎప్రిల్ సూర్య న్యూస్:** గిరిజనులకు ప్రతి రోజూ నీరు అందించాలని ఉపేక్షిస్తే ఊరుకునేది లేదని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అధికారులను హెచ్చరించారు. కావలి పట్టణంలోని 36వ వార్డు పెంకుల ఫ్యాక్టరీ గిరిజన సంఘం కాలనీలో ఎమ్మెల్యే శనివారం విస్తృతంగా పర్యటించి కాలనీ వాసులను అడిగి పరిస్థితులను తెలుసుకున్నారు. తాగు నీరు ప్రతి రోజూ అందించకపోవడంతో అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రోజూ నీటిని అందించాలని, మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతాల్లో ప్రధానంగా ఎస్టీ, యానాది గిరిజన వర్గాలకు చెందిన కుటుంబాలు అధికంగా నివసిస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. కష్టపడి జీవనం సాగించే ఈ వర్గాలు ఇటీవల తాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ఇప్పటికే పైపులైన్ పనులు పూర్తి చేసి నీటి సరఫరా ప్రారంభించినప్పటికీ, మున్సిపాలిటీకి చెందిన మోటార్ దొంగతనం కావడంతో సరఫరాలో అంతరాయం ఏర్పడినట్లు అధికారులు వెల్లడించారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, మోటార్ మరమ్మత్తు పూర్తయ్యేంత వరకు ట్యాంకర్ల ద్వారా తాగునీరు అందించాలని ఆదేశించారు. ఇకపై ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చేపట్టాలని మున్సిపల్ అధికారులకు స్పష్టం చేశారు. రహదారుల సమస్యను గుర్తించి సిమెంట్ రోడ్ నిర్మాణానికి ఆమోదం తెలుపుతూ, తక్షణమే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. అలాగే విద్యుత్ స్తంభాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గమనించి, వెంటనే విద్యుత్ అధికారులకు స్థంబాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వీధి దీపాల లేమితో రాత్రివేళల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించి, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కాలనీ ప్రజలు మళ్లీ సమస్యలు చెప్పాల్సిన అవసరం లేకుండా అన్ని సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని సంబంధిత శాఖలకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. సమాజంలో వెనుకబడిన గిరిజన వర్గాలు తమ సమస్యలను బయటపెట్టలేక మౌనంగా బాధపడుతుంటారని, అలాంటి వారికి అండగా నిలవడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, డిఈ సాయి రామ్, టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, విద్యుత్ శాఖ సిబ్బంది, స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.





## పాలిటెక్నిక్ పాలీసెట్ ప్రవేశపరీక్షకు
# పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** ఏప్రిల్ 25 వ తేదీన నిర్వహించనున్న పాలిటెక్నిక్ (పాలీసెట్) ప్రవేశపరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఏప్రిల్ 25 వ తేదీన నిర్వహించనున్న పాలిటెక్నిక్ (పాలీసెట్) ప్రవేశపరీక్ష ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25 వ తేదిన నిర్వహించే పాలిటెక్నిక్ (పాలీసెట్) ప్రవేశపరీక్ష ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందన్నారు.పరీక్షల పర్యవేక్షణ కోసం ఒక సీనియర్ నోడల్ ఆఫీసర్‌ను నియమించడం జరిగిందన్నారు.జిల్లా అంతటా 21 పరీక్షా కేంద్రాలలో 6904 విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని కలెక్టర్ విద్యుత్ శాఖాధికారులను ఆదేశించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా అవసరమైన ప్రాంతాలలో ఆర్టీసీ (=ుజ) బస్సులను నడపాలని కలెక్టర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ ఫస్ట్ ఎయిడ్ కిట్‌లు మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద త్రాగునీటి సౌకర్యం మరియు పరిశుభ్రతను మెయింటైన్ చేయాలన్నారు. పరీక్షా పత్రాల తరలింపు మరియు భద్రతపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు.. పరీక్షా సమయంలో కేంద్రాల చుట్టుపక్కల ఉన్న జిరాక్స్ సెంటర్లు మరియు ఇతర దుకాణాలను మూసివేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో ఇంచార్జి డిఆర్ఓ చిరంజీవి, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్, విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## నెల్లూరు జిల్లా జర్నలిస్టులకు...
# ఈ నెల 24, 25న మెగా హెల్త్ క్యాంప్

సదరు అవకాశాన్ని జర్నలిస్టులందరూ ఉపయోగించుకోవాలి:జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

**నెల్లూరు ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఈ నెల 24 25 తేదీలలో రెండు రోజుల పాటు స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) నందు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శు క్లా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పాత్రికేయులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.వైద్య పరీక్షలకు హాజరుకాదలచిన వారు ఈ నెల 21 (మంగళవారం) ఉదయం 10 గంటల లోపు తమ వివరాలను o91 95816 48888 వాట్సాప్ నంబర్ ద్వారా పంపి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. లేదా నేరుగా జీజీహెచ్‌లో కూడా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు.



**నమోదుకు కావాల్సిన వివరాలు:** జర్నలిస్టు పేరు పనిచేస్తున్న మీడియా సంస్థ పేరు.పుట్టిన తేదీ, వయస్సు, మొబైల్ నంబర్.ఆధార్ కార్డు, రేషన్ కార్డు, హెల్త్ కార్డు/ఆరోగ్యశ్రీ కార్డు వివరాలు.అక్రిడిటేషన్ కార్డు నంబర్.కుటుంబ సభ్యుల (భార్య, పిల్లలు, తల్లిదండ్రులు) పేర్లు, వారి ఆధార్ కార్డులు మరియు ఫ్యామిలీ సర్టిఫికెట్ వివరాలు తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు.

**నిర్వహించే పరీక్షలు:** ఈ మెగా హెల్త్ క్యాంపులో భాగంగా జర్నలిస్టులకు మరియు వారి కుటుంబ సభ్యులకు కింది పరీక్షలు ఉచితంగా నిర్వహించబడతాయి. సీబీపీ, ఆర్ఎఫ్టీ,ఎల్ఎఫ్టీ, లిపిడ్ ప్రొఫైల్,ఎక్స్‌రే , ఈసీజీ,యూరిన్ పరీక్షలు, కంటి పరీక్షలు,మాస్టర్ హెల్త్ చెక్ అప్ షుగర్, రక్త పరీక్షలు, లిపిడ్ ప్రొఫైల్ పరీక్షల కోసం వచ్చే వారు ఖాళీ కడుపుతో రావాలని కలెక్టర్ సూచించారు.గతంలో ఏవైనా వైద్య పరీక్షలు చేయించుకుని ఉంటే, ఆ రిపోర్టులనుకూడావెంటతీసుకురావాలి.అనంతరం ఫలితాల ఆధారంగా సంబంధిత వైద్య నిపుణులచే కన్సల్టేషన్ నిర్వహించబడుతుంది.జిల్లాలోని జర్నలిస్టులందరూ ఈ భారీ ఉచిత వైద్య శిబిరాన్ని ఉపయోగించుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సమాచార పౌర సంబంధాల శాఖ ఈ ప్రకటన ద్వారా కోరింది.

## ఆలమూరులో 60 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు
# శంకుస్థాపన – ఎమ్మెల్యే బండారు

మహిళలు ఎమ్ఎస్ఎమ్ఈ యూనిట్లను ఏర్పాటుచేసుకోవాలి

**కోనసీమ/ఆలమూరు ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారు చంద్రరావు శంకుస్థాపన చేశారు. ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద సుమారు రూ.30లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న భవనానికి ఆయన కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ తో కలిసి శనివారం భూమి పూజ చేశారు. అనంతరం ఆలమూరు మండలం పరిషత్ ఆవరణలో రూ.30లక్షల తో నిర్మించిన సీసీ రోడ్డు మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.ఆలమూరు మండల మహిళా సమైక్య సంఘం కార్యాలయాన్ని సందర్శించి మహిళా సంఘాలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్ ఎస్ ఎమ్ ఈ పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలని వారికి సూచించారు. ఆలమూరు బార్ అసోసియేషన్ వారు ఎమ్మెల్యే ను సత్కరించి పలు సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. వారి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం వద్ద నూతనంగా నిర్మించిన సెటిల్ కోర్టు మరియు ప్రజా దర్బార్ వేదికను ప్రారంభించారు. తదుపరి వ్యవసాయ శాఖ కార్యాలయం, విద్యా శాఖ కార్యాలయాలను సందర్శించారు. వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయ స్టాల్ ను పరిశీలించి, అధికారులను అభినందించారు.ఆలమూరు మండలం వ్యాప్తంగా ఉన్న 46 మంది డ్వాక్రా యానిమేటర్లకు ఫోన్లను అందజేశారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈదల సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరావు, పీఏసీఎస్ ఛైర్మన్ వంటిపల్లి సతీష్, పలువురు రూ.80 వేలతో ఏర్పాటు చేసిన సిమెంటు బల్లలను ప్రారంభించి, దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.





# ఉపాధి హామీ పనిచేస్తూ సత్యనారాయణ మృతి

**కోనసీమ/ఆత్రేయపురం ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** ఉపాధి ఆమె పనిచేస్తూ చాతినిప్పుతో వ్యక్తి మృతి చెందాడు.వివరాలు ప్రకారం మండలం మేర్లపాలెం గ్రామానికి చెందిన మెర్ల సత్యనారాయణ 72 సంవత్సరాల గల వ్యక్తి ఉదయం 7 గంటలకు ఉపాధి పనికి వెళ్లాడు. ర్యాలీ వంతెన దగ్గరలో సమీపంలో పనిచేస్తుండగా ఒక్కసారిగా చాతిలో నొప్పి రావడంతో కిందకు కుప్పకూలి పడిపోయాడు.ఈ విషయాన్ని గ్రహించిన తోటి కూలీలు కాళ్లు చేతులు వృద్ధి శాస్త్ర చికిత్స చేశారు.అయినా నొప్పి తగ్గకపోవడంతో వెంటనే108 అంబులెన్స్ కు ఫోన్ చేయడంతో దగ్గరలో ఉన్న కొత్తపేట ప్రభుత్వం తరలించారు. కొత్తపేట ప్రభుత్వ వైద్యులు పరీక్షించగా వ్యక్తి చనిపోయినట్లు నిర్ధరించారు.ఈ ఘటన చూసిన తోటి కూలీలు ఆందోళనకు గురిచేసింది. ఈ విషయం తెలుసుకున్న మండల ఎంపీడీవో వెంకటరామన్ బాధితులు బంధువులకు న్యాయం చేసినట్టుగా సంబంధిత పై అధికారులకు దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఆయన అన్నారు. వేసవి కాలం కావడంతో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని ఉపాధికి పనులకు వెళ్లే కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచన చేస్తున్నారు.ఈ ఘటనపై ఎంపీడీవో వెంకట రామన్ ,ఏపీవో విజయ రెడ్డి ,సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి,బాధితుడు కుటుంబాన్ని పరామర్శించారు.







## బయ్యారం అంగన్వాడి కేంద్రంలో
# గర్భిణీ స్త్రీలకు సీమంతం

**మహబూబాబాద్ ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని హనుమంతుని గడ్డ అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులకు సీమంతం కన్నుల పండుగగా నిర్వహించారు.గర్భిణిలకు పసుపు, కుంకుమ, స్వీట్లు, పూలు, పండ్లు, చీర, గాజులతో సాంప్రదాయ బద్ధంగా వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు గుగులోత్ శాంతి కిషన్ నాయక్,జగ్గుతండ సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ లు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ గర్భవతులకు సీమంతం ద్వారా పుట్టింటి వద్ద అందాల్సిన అపూర్వ గౌరవం అంగన్వాడి కేంద్రంలో అందాలని ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.ఈ వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా వున్న కారణంగా గర్భిణీలు ఎక్కువ నీరు త్రాగాలని,ప్రతి నెల క్రమం తప్పకుండ డాక్టర్ చెకప్ చేపించు కోవాలని వారు గర్భిణీలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా, అంగన్వాడీ టీచర్లు, విజయలలిత, లలిత, మంగమ్మ, కమలమ్మ, పద్మా,స్వప్న, పద్మా, ఆశా వర్కర్ ముకుంద తదితరులు పాల్గొన్నారు.





# నీటిని పొదుపు చేసుకోవాలి

ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు డాక్టర్ సంకారపు నరసింహులు

**ధర్మవరం ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** నీటిని ప్రతి ఒక్కరూ పొదుపు చేసుకొని భావితరాలకు అందించే విధంగా కృషి చేయాలని ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు డాక్టర్ సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి యందు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని వైద్యులు, సిబ్బంది నడమ నిర్వహించారు. అనంతరం డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని, వీటిని ప్రతి ఒక్కరూ అమలు చేయాల్సిన బాధ్యత అందరి పైన ఉందని తెలిపారు. అనంతరం అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. నీటిని పొదుపు చేస్తూ సంరక్షించుకోవలసిన బాధ్యత కూడా ఉందని వారు గుర్తు చేశారు. భావితరాలకు నీరును అందించాలంటే ప్రస్తుతం సత్వర చర్యలు తీసుకోకపోతే భావితరాలకు జరిగిన నష్టాన్ని కూడా వారి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిప్పేంద్ర నాయక్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.




## ఏఐటియుసి రాష్ట్ర 18వ మహాసభలను
# జయప్రదం చేయండి

సిపిఐ ఏరియా కార్యదర్శి జనామాల గురవయ్య పిలుపు

**శ్రీకాళహస్తి ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** ఈ నెల తిరుపతి నగరంలో26,27,28,29 తేదీలలో జరగనున్న ఏఐటియుసి 18వ మహాసభలను జయప్రదం చేయాలని శ్రీకాళహస్తి ఏఐటీయూసీ నాయకులు తెలియజే శారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపైన సమరశీల పోరాటా లకి సిద్ధం కావాలని ఈ మహాసభలో అందుకు దోహదపడిన ఉన్నాయని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతన ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జరుగునున్నాయని 26వ తేదీ మధ్యాహ్నం తిరుపతి మహానగరంలో ఏఐటియుసి ర్యాలీని బహిరంగ సభని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సిపిఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య ఏఐటీయూసీ నాయకులు కత్తి రవి మాట్లాడుతూ దేశంలో కార్మిక, రైతాంగ, ఉద్యోగ వర్గాలపై కొనసాగుతున్న అన్యాయ విధానాలకు వ్యతిరేకంగా తిరుపతిలో నిర్వహించనున్న మహాసభలు ఉద్యమాలకు దిశా నిర్దేశం చేయనున్నాయనిపిలుపునించారు 26వ అనంతరం ఇందిరా మైదానంలో బహిరంగ సభ నిర్వహించినట్లు వివరించారు.బహిరంగ సభకు రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిగా కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలి. కోరారు.ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి తొండు మల్లికార్జున్, సిపిఐ పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి మాట్లాడుతూ ఈ బహిరంగ సభకు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అమర్ జిత్ కౌర్, సిపిఐ రాష్ట్రా కార్యదర్శి కామ్రేడ్ గుజ్జుల ఈశ్వ రయ్య, ఏఐటీయూసీ జాతీయ రాష్ట్ర నాయకులు సిపిఐ నాయకులు హాజరవుతారని తెలియ జేశారు, మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరా స్తుందన్నారు ప్రభుత్వాల కార్మిక విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర మహాసభల లో సమర శంఖం పూరిస్తామని ఈ మహాసభలలో జాతీయస్థాయి నాయకులు దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి ఉద్యమాలకు రూపకల్పన చేయనున్నారు. కష్టపడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి కొత్త హక్కులను సాధించుకోవడానికి సమగ్ర ఉద్యమాలు అవసరమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు అయ్య ప్ప, మురళి,జనార్ధన్,రామ్మూర్తి,గిరి,బాబు,రాజుసాంబశివ,కృష్ణయ్య,మునస్వామి పాల్గొన్నారు.



## మిద్దెల కృష్ణయ్య కి నివాళులు అర్పించిన
# తలపా దామోదరం రెడ్డి

**శ్రీకాళహస్తి ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అప్కో మాజీ చైర్మన్, ఏపీఎస్ఆర్టీసీ మాజీ వైస్ చైర్మన్ మిద్దెల హరి తండ్రి మిద్దెల కృష్ణయ్య ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలప దామోదరం రెడ్డి మిద్దెల కృష్ణయ్య పార్థివ దేహానికి పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, మాస్ తదితరులు పాల్గొన్నారు.



# హైడ్రో పవర్ ప్రాజెక్ట్ సర్వే పనులను తక్షణమే నిలిపివేయాలి..!

**హుకుంపేట ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** మండలం లో చిట్టంవలస హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణనికి సర్వే ఆఫ్ ఇండియా సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ఆధ్వర్యంలో సర్వేలు తక్షణమే రద్దు చేయాలి.సర్వే అధికారులపై ఎస్,సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి. హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం పై సర్వే ఆఫ్ ఇండియా, సైన్స్ అండ్ టెక్నాలజీ అధికార బృందం సర్వే పై గిరిజన సంక్షేమ మంత్రి జిల్లా కలెక్టర్ వైఖరి స్పష్టం చేయాలి.హైడ్రో పవర్ ప్రాజెక్టు సర్వేలు, నిర్మాణ పనులు ఆపివేసినట్లు గతంలో హామీనిచ్చిన గిరిజన సంక్షేమ మంత్రి సంధ్యారాణి,గత కలెక్టర్ హామీ మరోవైపు కేంద్ర సర్వే ఆఫ్ ఇండియా సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ద్వారా సర్వే చేయడాన్ని ఆదివాసీ గిరిజన సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తక్షణమే సర్వేలు నిలుపు దలచెయ్యాలని డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా హుక్కుంపేట మండలం బూర్జ పంచాయతీ మజ్జీవలస పరిసర గ్రామాల్లో రహస్యంగా సర్వే చేస్తున్న సర్వే ఆఫ్ ఇండియా సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ అధికారులైన ఆనంద్ సాహు, వర్ధబోయన గోపాలరావు బృందాన్ని ఈ నెల 17 తేదీన మజ్జి వలస గ్రామంలో ఆదివాసులు అడ్డుకుని స్థానిక తహశీల్ధర్, పోలీసులకు గ్రామస్తులు అప్పగించారని జిల్లా కలెక్టర్, రెవిన్యూ అధికారులకు తెలియకుండా కేంద్ర సర్వే బృందం ఎలా సర్వే చేశారని ప్రశ్నించారు.రహస్యంగా సర్వే చేస్తున్న సర్వే బృందంపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు.గతంలో గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అప్పటి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ పనులు గిరిజనులు ఆమోదం లేకుండా సర్వేలు, ఇతర పనులు నిలుపుదల చేస్తున్నామని ప్రకటన ఏమైందని ప్రశ్నించారు.అక్రమంగా హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ప్రభుత్వ యంత్రాంగం దొడ్డిదారిన దొంగచాటున సైన్స్ అండ్ టెక్నాలజీ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా సర్వేలు చేయించి హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి సన్నద్ధం చేస్తున్నారని నవయుగ, అదానీ బడా కంపెనీలకు ఆదివాసీ అడవులు,భూములు, కట్టబెట్టేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారని ఆదివాసులకు జలసమాధి చేసే హైడ్రో పవర్ ప్రాజెక్టు కోసం ఎవరైనా ఆదివాసీ గ్రామాల్లో వస్తే తరిమి కొడతామని ఆదివాసీ గిరిజన సంఘం, హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో మజ్జివలస కేంద్రంగా భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ హైడ్రో పవర్ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబర్ 2,13,51 జారీ చేసిందని అక్రమ జీఓలు రద్దు చేయాలని ఆదివాసులు భారీ స్థాయిలో ఆందోళనలు పోరాటాలు చేశారని అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నేటికీ అక్రమ జీఓలు రద్దు చెయ్యలేదని చిట్టంవలస పేరుతో హైడ్రో పవర్ ప్రాజెక్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మిత్రుడు నవయుగ బడా కంపెనీకి కట్టబెట్టేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అందుకే డిపార్టుమెంట్ సైన్స్ అండ్ టెక్నాలజీ సర్వే ఆఫ్ ఇండియా పేరుతో మజ్జీవలస పరిసర ప్రాంతాల్లో సర్వే చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారని ఎట్టి పరిస్థితుల్లో హైడ్రో పవర్ ప్రాజెక్టు కోసం సర్వేలు చేసిన ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం మజ్జీవలస పరిసర గ్రామాల్లో సర్వేలు జరుగుతున్నా నేపధ్యంలో గిరిజన మంత్రి గుమ్మడి సంధ్యారాణి, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూర్జ ఎంపీటీసీ మజ్జి హరి, పెసా ఉపాధ్యక్షులు పరశురాం ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టీ కృష్ణారావు, ఎస్ కొండలరావు గెమ్మెలి చినబాబు, వి.లక్ష్మణరావు, హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు మజ్జి కృష్ణంరాజు, మజ్జి పరశురాం,మజ్జి బాలరాజు, ప్రసాద్, కళ్యాణిశ్రీ, కృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సూర్య జాతీయ తెలుగు దినపత్రిక

ఆదివారం 19 ఏప్రిల్, 2026

### కేంద్ర ఎన్నికల కమిషన్ ఓటును ఆధార్ కార్డు లింక్ చేసి

# నిజాయితీని నిరూపించండి

**కర్నూలు ఏప్రిల్ 18సూర్య న్యూస్ :** రాజకీయ పార్టీ నేతలు ఓటుకు ఆధార్ కార్డు లింక్ చేసి నిజాయితీనీ అన్ని రాజకీయ పార్టీనేతలు నిరూపించుకోవాలి అని ప్రజా పరిరక్షణ



సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కె.బలరాండిమాండ్ చేశారు. రాజకీయ పార్టీ నేతలు వారి స్వలాభం కోసం,స్వార్థం కోసం జీతాలు పెంచుకోవడం, పింఛను పెంచుకోవడం, అలవెన్స్ పెంచుకోవడం దొంగ ఓట్ల ద్వారా ఏవిధంగా గెలవాలి అనే స్వార్థం తప్పా, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ఆలోచన లేదు. ప్రజలకు నమ్మకం లేదని కనీస స్థాయిలో విద్య వైద్యము కోసం ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం లేదు. డి లిమిటేషన్ కోసం, మహిళా రిజర్వేషన్ కోసం చేసిన పార్లమెంట్ సభ్యులు చర్చలు వేడిగా ఉన్నాయని చెప్పడం బాగుండదు.భారతదేశం లో దొంగ ఓట్ల నియంత్రణ కోసం, ఓటును ఆధార్ కార్డు లింక్ చేయాలి అనే విషయం ఏపార్టీ వారికి లేదు.కేంద్ర ఎన్నికల కమిషన్ కు లేదు.ఇప్పటి కైన కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల కమిషన్, అన్ని రాజకీయ పార్టీల నేతలు ఓటుకు ఆధార్ కార్డు లింక్ చేసి నిజాయితీనీ ఓటు వేసే విధంగా భారత దేశంలో,140, కోట్ల జనాభాలో ఓటు హక్కు ఉన్న వారు స్వేచ్ఛగా జీవించే ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకొనే విదముగా ప్రజలకు అవకాశం కల్పించాలని ప్రజా పరిరక్షణ సమితి నేతలు పిలుపునిచ్చారు.

### టిడిపి పొలిటికల్ బ్యూరో సభ్యుడిగా ఎన్నికైన

# జ్యోతుల నెహ్రూకు ఘన సన్మానం

**నెహ్రూ అనుభవం పార్టీకి బలమని రమేష్ వ్యాఖ్యలు**

**జగ్గంపేట ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఇటీవల టిడిపి పార్టీ పొలిటికల్ బ్యూరో సభ్యుడిగా ఎన్నిక కావడంతో, జగ్గంపేట జనసేన



ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విశాలమైన రాజకీయ అనుభవం టిడిపి పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని పేర్కొన్నారు. ఆయనకు కొత్త బాధ్యతలు రావడం ఎంతో ఆనందంగా ఉందని, భవిష్యత్తులో ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, అనుకుల శ్రీకాంత్, అడబాల వీరబాబు, జ్యోతుల రాజు, గోపి, శ్రీను తదితర స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి శుభాకాంక్షలు తెలిపారు.

# నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత...

**మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి**

**నందికొట్కూర్ ఏప్రిల్18సూర్య న్యూస్ :** మానవ మానగడకు నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నందికొట్కూరు మండల టిడిపి కన్వీనర్ మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి



అన్నారు. శనివారం మండలం లోని అల్లూరు గ్రామపంచాయతీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామం లోని మంచినీటి బోర్ కు మోటార్ కనెక్షన్ ఇవ్వడం జరిగింది. దీంతో ఫిల్టర్ వాటర్ గ్రామస్తులకు సరఫరా చేయడం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి ని వృధా కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జల సంరక్షణ కొరకు ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. అనంతరం గ్రామస్తులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ, మాజీ సర్పంచ్ చిన్న నాగ లక్ష్మయ్య, రంగనాయకులు, పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్, మాజీ నీటి సంఘం చైర్మన్ వెంకటేశ్వర్లు,ప్రతాప్,అల్లంపూర్ రవీంద్రనాయుడు, సున్నం పల్లె శ్రీనివాసులు, ప్రవీణ్ కుమార్, పాల బాబులు,సుదర్శన గౌడు, చిన్న రామలింగం తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర కార్యదర్శిగా నిమ్మల అంబరీష్‌కు

# ఘన స్వాగతం

**గోరంట్ల ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నూతన కమిటీ నియామకాలలో భాగంగా మాజీ మంత్రి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప తనయుడు నిమ్మల



అంబరీష్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు.పార్టీ పట్ల చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పదవి ఆయనకు దక్కింది.ప్రత్యేకంగా నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్రలో అంబరీష్ చురుకైన పాత్ర పోషించి నాయకత్వానికి దగ్గరయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా గోరంట్లకు రానుండడంతో అభిమానులు, కార్యకర్తలు భారీ ఎత్తున స్వాగతం పలికారు.ఆంధ్ర--కర్ణాటక సరిహద్దులోని బాగేపల్లి టోల్ గేట్ వద్ద వందలాది మంది అభిమానులు, పార్టీ నాయకులు చేరుకుని గజమాలలు, పూలమాలలతో అంబరీష్‌కు ఘనంగా ఆహ్వానం తెలిపారు. అడుగడుగునా నినాదాలు చేస్తూ,అంబరీష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ ఉత్సాహంగా స్వాగతించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ పార్టీ ముందుకు సాగుతోందని అంబరీష్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నిమ్మల చంద్రశేఖర్, టౌన్ కన్వీనర్ కక్కల రఘునాథ్ రెడ్డి, మాజీ కన్వీనర్ సుబ్రహ్మణ్యం, హంపయ్య, గుంటుపల్లి టవల్ నరసింహులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిట్రగుంట రైల్వే స్టేషన్ అభివృద్ధికి డీఆర్ఎంకు వినతి

### ఎస్.సి.ఆర్.ఎం.యు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పణ

**కావలి /బిట్రగుంట ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు కనీస సౌకర్యాల కల్పన మరియు ఎక్స్‌ప్రెస్ రైళ్ల స్టాపింగ్ విషయమై విజయవాడ డీఆర్ఎం మోహిత్ సోనాకియా కి ఎస్.సి.ఆర్.ఎం.యు బిట్రగుంట బ్రాంచ్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. శనివారం బిట్రగుంట పర్యటనకు వచ్చిన డీఆర్ఎంను కలిసి స్టేషన్‌లోని పలు సమస్యలను వారి మోహిత్ తీసుకెళ్లారు.. స్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్ నంబర్ 1, 2 మరియు 3లలో రైలు పెట్టెల వరుస క్రమాన్ని తెలిపే ఏర్పాటు చేయాలని కోరారు. వీటి లేకపోవడం వల్ల ప్రయాణికులు రైలు వచ్చిన సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. వృద్ధులు, వికలాంగులు, అనారోగ్యంతో ఉన్న ప్రయాణికులతో పాటు రైల్వే సిబ్బంది సౌకర్యార్థం ప్లాట్‌ఫారమ్‌ల మధ్య లిఫ్ట్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.రైలు నంబర్ 12743 & 12744 (విజయవాడ - గూడూరు - విజయవాడ) ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ కు బిట్రగుంటలో స్టాపింగ్ కల్పించాలని, తద్వారా స్థానిక ప్రయాణికులకు ఎంతో మేలు జరుగుతుందని కోరారు. వినతిపత్రం స్వీకరించిన డీఆర్ఎం మోహిత్ సోనాకియా స్పందిస్తూ..



ప్రయాణికుల సౌకర్యార్థం ఈ సమస్యలను పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బిట్రగుంట బ్రాంచ్ చైర్మన్ మద్దిబోయిన శేఖర్,సెక్రటరీ సి. హెచ్.వెంకటేశ్వర్లు,ఇతర రైల్వే సంఘాల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

### అన్నవరం దేవస్థానం...

# ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా నియామకం

**- పాలచర్ల నాగేంద్ర చౌదరికి అభినందనలు**

**రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు ఘన సన్మానం**

**గండేపల్లి ఏప్రిల్ 18సూర్య న్యూస్:** మండలానికి చెందిన టిడిపి యువ నాయకులు, భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి



అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా నియమితులవడంతో పలు వురు ప్రముఖులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. శనివారం గండేపల్లి మండలం జడ్ రాగంపేట శివారులోని ఆయన కార్యాలయంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు పాలచర్ల నాగేంద్ర చౌదరిని ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ, పాలచర్ల నాగేంద్ర చౌదరి అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా నియమితులవ్వడం ఆనందకరమని చెప్పారు. ఆయన చేస్తున్న సామాజిక, ఆధ్యాత్మిక సేవలకు గుర్తింపుగా ఈ పదవి దక్కడం దైవ సంకల్పమేనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గండేపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ, గండేపల్లి సొసైటీ డైరెక్టర్ కంటిపూడి రామారావు, చిటికెల కన్నబాబు, ఉప్పలపాటి రాంబాబు, పైలా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వేములలో స్వచ్ఛతకు ఊతం

**పారిశుద్ధ్య కార్మికులకు ట్రైసైకిళ్లు, చెత్త బుట్టల పంపిణీ**

**వేముల ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వేముల మండల కేంద్రంలో పారిశుద్ధ్యానికి కొత్త ఊపు లభించింది. తెదేపా మండల






నాయకుడు పేర్ల శేషారెడ్డి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు ట్రైసైకిళ్లు, చెత్త బుట్టలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో రంగయ్య కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రతే ప్రజల ఆరోగ్యానికి పునాది అని స్పష్టం చేశారు. కార్మికులకు తగిన సదుపాయాలు కల్పిస్తే చెత్త సేకరణ మరింత సమర్థవంతంగా సాగుతుందని అన్నారు.పేర్ల శేషారెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడం అత్యవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే గ్రామాలు నిజమైన స్వచ్ఛత సాధిస్తాయని పేర్కొన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, పారిశుద్ధ్య కార్యక్రమాలకు సహకరించాలని ప్రజలను కోరారు.కార్యక్రమంలో సంబంధిత అధికారులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# దామవరంలో కల్తీ పాల కలకలం..!

### పసిపిల్లల ప్రాణాలతో చెలగాటం..అధికారుల ఆకస్మిక దాడులు.!

**నెల్లూరు/ దగదర్తి ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** అమాయక ప్రజల ఆరోగ్యాలతో పసిపిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్తీ పాల ముఠా బాగోతాన్ని నెల్లూరు ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ)అధికారులు గుట్టురట్టు చేశారు. దగదర్తి మండలం దామవరం గ్రామంలో శనివారం నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో భారీ ఎత్తున నిల్వ ఉంచిన కల్తీ పాలను స్వాధీనం చేసుకున్నారు.అధికారుల మెరుపు దాడులు దామవరం గ్రామంలోని గుర్రం కల్పన అనే మహిళ ఇంట్లో భారీగా కల్తీ పాలు తయారవుతున్నాయన్న పక్కా సమాచారంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రహస్యంగా నిల్వ ఉంచిన మూడు క్యాన్ల (సుమారు 90 లీటర్లు) కల్తీ పాలను గుర్తించి వెంటనే సీజ్ చేశారు.





**వంట నూనె, ఉప్పుతో పాల తయారీ.. విస్తుపోయే నిజాలు:** కేవలం లాభార్జనే ధ్యేయంగా సాగుతున్న ఈ కల్తీ ప్రక్రియను చూసి అధికారులు సైతం విస్తుపోయారు.తక్కువ మొత్తంలో ఉన్న అసలు పాలల్లోకి విపరీతమైన నీటిని కలిపి, దానికి చిక్కదనం మరియు రంగు రావడం కోసం వంట నూనె (ఆయిల్), చక్కెర, ఉప్పు వంటి పదార్థాలను వాడుతున్నట్లు విచారణలో తేలింది.ఈ రసాయనాలు మరియు నూనెలు కలిపిన పాలు తాగడం వల్ల ముఖ్యంగా చిన్న పిల్లలలో జీర్ణకోశ వ్యాధులు, అంతర్గత అవయవాల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఈ కల్తీ పాలు కేవలం ఆ గ్రామానికే పరిమితం కాకుండా, ఏకంగా చంద్రశేఖరపురంలోని "విఘ్నేశ్వర డైరీ"కి నిత్యం సరఫరా అవుతున్నట్లు అధికారులు నిర్ధారించారు. డైరీ ద్వారా ఈ పాలు వేలాది మంది వినియోగదారుల ఇళ్లకు చేరుతుండటం ఇప్పుడు తీవ్ర ఆందోళనకు దారితీస్తోంది.చర్యలకు ఉపక్రమించిన అధికారులు కల్తీ పాలను స్వాధీనం చేసుకున్న అధికారులు, నమూనాలను ల్యాబ్‌కు పంపారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, కల్తీకి సహకరిస్తున్న డైరీ యాజమాన్యంపై కూడా విచారణ జరుపుతామని అధికారులు హెచ్చరించారు. ప్రజలు పాల కొనుగోలు విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# మహిళా హక్కులపై ప్రతిపక్షాల వైఖరి విమర్శనీయం...

**బీజేపీ నేత హేమసుందర్ రెడ్డి విమర్శ**



**డోన్ ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పించే మహిళా శక్తి వందన్ బిల్లు విషయంలో ప్రతిపక్షాలు అడ్డంకులు సృష్టించడం మహిళా హక్కులకు ద్రోహమని బీజేపీ మాజీ రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి సోమవారం పత్రిక ప్రకటన ద్వారా విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని కాంగ్రెస్ మరియు 'ఇండియా' కూటమి అడ్డుకోవడం వారి ద్వంద్వ వైఖరిని బయటపెట్టిందన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పటికీ మహిళా బిల్లును అమలు చేయలేకపోయిన కాంగ్రెస్ ఇప్పుడు రాజకీయ లాభాల కోసం అడ్డుతగులుతోందని ఆరోపించారు.మహిళా సాధికారతపై మాటలు చెప్పే ప్రతిపక్షాలు, కార్యరూపంలో మాత్రం మహిళా అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్నాయని భవిష్యత్ ఎన్నికల్లో మహిళలు తగిన తీర్పు ఇస్తారని హేమసుందర్ రెడ్డి అన్నారు.

# వైసీపీ హయాంలో చంద్రగిరి అభివృద్ధిలో ఆదర్శం

### టిడిపి విమర్శలను ఖండిస్తూ..క్రమశిక్షణ... స్నేహపూరిత రాజకీయాలే చేస్తామంటూ వైసిపి మండల అధ్యక్షుడు సింహాల మోహన్

**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** గత వైసిపి పాలనలో చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆంధ్ర రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపిన ఘనత మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికే దక్కుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సింహాల మోహన్ అన్నారు.గత రెండు రోజులుగా టిడిపి వైసిపి ల పరస్పర ఆరోపణలతో ఒకరిమీద ఒకరు ఆమి తుమిగా విమర్శలు చేసుకోవడం నియోజకవర్గం లో ఓ మోస్తరుగా దుమారం రేపింది..శుక్రవారం చిన్నగొట్టిగల్లు తెలుగుదేశం పార్టీ టిడిపి నాయకులు చేసిన విమర్శలకు ,శనివారం భాకారపేట లో వైసిపి మండల అధ్యక్షుడు సింహాల మోహన్ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సింహాల మోహన్ మాట్లాడుతూ తమ నాయకుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ని ఏకవచనంతో మాట్లాడడం తెలుగుదేశం పార్టీ నాయకులకు తగదన్నారు. చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించిన ఘనత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దేనని అన్నారు. ఆయన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో



చిన్నగొట్టిగల్లు మండల అభివృద్ధికి మహర్దశ కలిగిందని అన్నారు. వైసిపి నాయకులు పై దౌర్జన్యాలు చేస్తూ , అక్రమ కేసులు పెట్టి వేదించడం తప్ప, తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి ఎక్కడ ఉందో చూపించాలని కోరారు..బాధితులైన వైసిపి నాయకులకు అండగా నిలిచి వారిని కాపాడుకోవడానికి తెలుగుదేశం పార్టీ పై రాజీలేని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఎమ్మెల్యే పులివర్తి నాని,మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి లు హుందా తనంతో రాజకీయాలు చేయాలని కోరారు. తమ నాయకుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు క్రమశిక్షణ, స్నేహపూరిత మైన రాజకీయలే చేస్తామని సింహాల మోహన్ ఈ సందర్బంలో మీడియా ముఖంగా వెల్లడించారు.ఈ కార్యక్రమం లో వైసిపి డివిజన్ అధ్యక్షుడు తమ్మిశెట్టి గురుశంకర్ మాజీ సర్పంచ్ లు విజయ్ కుమార్, మనోహర్, భూపాల్, దేవిప్రసాద్ వైసిపి విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు నక్కా హరినాథ్,తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## నీటి వనరులను కాపాడటం
# ప్రతి ఒక్కరి బాధ్యత

**చింతలపూడి ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు ఈ నెల అంశంగా నిర్ణయించిన "నీటి సంరక్షణ -- నీటి సానుకూల ఆంధ్ర" భావనతో స్వచ్ఛంధ్రా- స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, నీటి వనరులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. భూగర్భ జలాల పెంపు, వర్షపు నీటి నిల్వ, నీటి వృథాను తగ్గించడం వంటి చర్యలు అనుసరించడం ద్వారా భవిష్యత్తు తరాలకు నీటిని సంరక్షించవచ్చని వివరించారు.కార్యక్రమంలో భాగంగా కళాశాల పరిసరాల్లో శుభ్రత కార్యక్రమాలు, నీటి వినియోగంపై అవగాహన కార్యక్రమాలు, విద్యార్థులతో చర్చలు నిర్వహించబడాయి. అలాగే నీటిని ఆదా చేసే పద్ధతులపై సూచనలు అందించబడాయి. ఈ కార్యక్రమం లో, వైస్ ప్రిన్సిపాల్ యన్ జె కే నరేంద్ర కుమార్ ,స్వచ్ఛంధ్రా-స్వర్ణాంధ్ర కమిటీ కోఆర్డినేటర్స్ డాక్టర్ ఎ.వి.ఆర్ , లెఫ్టినెంట్ జి.జె.మోనిక,అధ్యాపకులు,విద్యార్థులు చురుకుగా పాల్గొని నీటి సంరక్షణపై అవగాహన పెంపొందించుకున్నారు.





## క్యాన్సర్ బాధితుడికి...
# ఎమ్మెల్యే ద్వారా సాయం

**- దాతలు ముందుకు రావాలని పిలుపు**

**చింతలపూడి ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మండలం అఖోనీ నగర్ గ్రామానికి చెందిన నందిపం వెంకట్ కుమారుడు రోహంత్ క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్న ఓ బాధితునికి చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆర్థిక సహాయం అందజేశారు. స్థానికంగా నివసిస్తున్న ఆ బాధితుడి పరిస్థితి తెలుసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న వారికి సమాజం మొత్తం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అందించే సహాయం తో పాటు, దాతలు, సేవా సంస్థలు కూడా ముందుకు వచ్చి ఇలాంటి బాధితులను ఆదుకోవాలని పిలుపు నిచ్చారు.శాసన సభ్యులు రు 10,000/- సహాయం చేశారు.



**దాతలు చేసిన సహాయం :** రు.35,000/లతో మొత్తం 45,000 /- రూపాయలు వారి బంధువులకు అందజేసారు.బాధిత కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని, చికిత్స ఖర్చులు భారీగా ఉండటంతో సహాయం అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో, దాతృత్వం గల వ్యక్తులు తమ వంతు సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.శాసన సభ్యులు అందించిన సహాయానికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# దిగుడు పుట్టు గ్రామం గొంతు ఎండిపోతుంది..!

**దిగుడు పుట్టు గ్రామానికి బోర్ వెల్ గ్రాంట్ చేయండి**

**హుకుంపేట ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** హుకుంపేట పంచాయితీ, దిగుడు పుట్టు గ్రామం లో తీవ్ర త్రాగునీటి సమస్య నెలకొందని మహిళలు ఆవేదన చెందారు. హుకుంపేట మండల్ పరిషత్ కు చేరుకునీ ఎంపీపీ కూడ రాజు బాబు, వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండల రావు లకు వినతి పత్రం అందించారు. ఎంపీపీ కూడ రాజు బాబు మాట్లాడుతు బోర్ వెల్ మంజూరు చేసి, మోటార్ అమర్చి దిగుడు పుట్టు కోలని కి నీటి సదుపాయం త్వరలోనే కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండల రావు,కొట్నపల్లి మాజీ సర్పంచ్ కాకరి బొంజు బాబు, నాయకులు విశ్వేశ్వరరావు రాంబాబు, గడ్డంగి సూరిబాబు, గ్రామ మహిళలు వంతాల అనూష, బొండా మధులత, గుల్లెల పుష్ప, వంతాల పుష్ప, గుల్లెల సరోజినీ, గుల్లెల అనిత, కిల్లో శైలజ, దీసరి రాములమ్మ, దీసరి లక్ష్మి, గ్రామ పెద్దలు వంతాల కృష్ణా రావు, బొండా అప్పన్న తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ స్టేట్ ర్యాంకర్ కు వైసీపీ నేత
# తన్నీరు అభినందనలు

**జగ్గయ్యపేట ఏప్రిల్18 సూర్య న్యూస్ :** ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన అనుమంచిపల్లి గ్రామానికి చెందిన నందనమూడి



అనూషను వైసీపీ నియోజక వర్గ ఇంచార్జి తన్నీరు నాగేశ్వరరావు, ఆయన సతీమణి సుధారాణి అభినందించారు. జగ్గయ్య పేట విజ్ఞాన్ విద్యా సంస్థల పూర్వ విద్యార్థిని నందనమూడి అనూష, వాగ్దేవి కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ సీఈసీ లో 494 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన సందర్భంగా శనివారం విజ్ఞాన్ స్కూల్ లో అనూషను శాలువా, మెమెంటో లతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తన్నీరు మాట్లాడుతూ, అనూష సాధించిన ఈ విజయము ఆమె కృషి, పట్టుదల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి నిదర్శనమని అన్నారు, భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇతర విద్యార్థులు కూడా ఆమెను ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదివి విజయాలు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలెక్స్ జోసెఫ్, ఉపాధ్యాయులు, విజయ్, రాము, సీతారామయ్య, నజీర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అవిలాల పేరూరు చెరువుల అనుసంధాన వికాసం

**పర్యాటక హబ్‌గా అవిలాల ట్యాంక్ బండ్ అభివృద్ధి...అధికారులతో తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష**

**శెట్టిపల్లి భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశం**

**తిరుపతిఏప్రిల్ 18సూర్య న్యూస్ :** తిరుపతి నగరాభివృద్ధిలో మరో చారిత్రాత్మక ఘట్టానికి తుడా శ్రీకారం చుట్టింది. నగరం చుట్టుపక్కల నీటి వనరుల పరిరక్షణతో పాటు పర్యాటక రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో.. అవిలాల - పేరూరు చెరువుల అనుసంధానం మరియు ట్యాంక్ బండ్ అభివృద్ధిపై తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి శనివారం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. తుడా, రెవెన్యూ ఇరిగేషన్ శాఖల అధికారులతో కలిసి ప్రాజెక్టు పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. పేరూరు చెరువు నుండి అవిలాల చెరువుకు నీటిని అనుసంధానించడం ద్వారా భూగర్భ జలాల పెంపునకు నీటి వనరుల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని దివాకర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అవిలాల ట్యాంక్ బండ్‌ను ప్రజల వినోదం కోసం, పర్యాటక పరంగా అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలి. ఇంజనీరింగ్, ప్లానింగ్ మరియు రెవెన్యూ విభాగాలు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పని చేసి పనులను వేగవంతం చేయాలి అని ఆయన దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా పటిష్టమైన శాశ్వతమైన అభివృద్ధి పనులు జరగాలని స్పష్టం చేశారు. ఇటీవలే భూ సమస్య కొలిక్కి వచ్చిన శెట్టిపల్లి ప్రాంతంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియపై కూడా ఛైర్మన్ సమీక్షించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా రిజిస్ట్రేషన్




ప్రక్రియను వేగవంతం చేయాలని, మొత్తం వ్యవహారంలో పారదర్శకత ఉండేలా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సమీక్షా సమావేశంలో తుడా సెక్రటరీ డాక్టర్ ఎన్.వి. శ్రీకాంత్ బాబు, ఎస్.ఈ రవీంద్రయ్య, సీపీఓ దేవికుమారి, భూసేకరణ అధికారి సుజన, ప్లానింగ్ , ఇరిగేషన్ అధికారులు, ఈ.ఈ వెంకటేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైపు లైన్ లికేజి పనులు
# పర్యవేక్షించిన సర్పంచ్

**మహబూబాబాద్ ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** బయ్యారం మండల కేంద్రంలో రామాలయం ఎదురుగా మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీతో గత రెండు రోజులుగా నీరు వృధా అవుతుంది. మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్ కావడం అధికారుల నిర్లక్ష్యం వల్లే జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. భగీరథ పైప్ లైన్ లికేజి పై స్పందించిన బయ్యారం సర్పంచ్ శాంతి కిషన్ నాయక్ పైప్ లైన్ నుంచి నీరు లీకేజీ కాకుండా మరమ్మతులు పనులను చేపడుతున్నట్లు తెలిపారు.తొందరలోనే లికేజి పనులు పూర్తి చేపిస్తామని సర్పంచ్ శాంతి తెలిపారు.



## హుకుంపేట గ్రంథాలయాన్ని ఆకస్మిత
# తనిఖీ చేసిన బుర్రి కుమార్ రాజు

**హుకుంపేట ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మండల శాఖా గ్రంథాలయం హుకుంపేట ఉమ్మడి విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుర్రి కుమార్ రాజు ఆకస్మికంగా సందర్శన చేసారు అలాగే రికార్డులను పరిశీలించి గ్రంథాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించి ఉన్నారు మరియు స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమములో పాల్గొని మొక్కలు నాటి మొక్కకు నీరు పోశారు పాటకులను ఉద్దేశించి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ప్రకృతిని పెంచాలని తెలియజేసారు మొక్కల నుండి స్వచ్ఛమైన గాలి వస్తుంది అని తద్వారా ఆరోగ్యము బాగా ఉంటుందని అయన అన్నారు అంతేకాకుండా పాఠకులకు అందుబాటులో అనేక రకముల విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం అలవర్చుకోవాలని పాఠకులను ఉద్దేశించి అయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాటకులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొని ఉన్నారు.





## పోషణ పక్వాడ లో భాగంగా...
# గర్భిణీ స్త్రీలకు అవగాహన

**చింతలపూడి ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** పోషణ పక్వాడ లో భాగంగా చింతలపూడి మండలం ప్రగడవరం పంచాయితీ ముఖంపాడు గ్రామంలో అంగన్వాడి సెంటర్లో సూపర్వైజర్ టి మరియమ్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మార్కెట్లో లభ్యమయ్యే ప్యాకెట్లు, జంక్ ఫుడ్ లు, వాడొద్దని ఇంట్లో చేసే సాంప్రదాయ వంటకాలే తినాలని, జంక్ ఫుడ్ లు తినడం వల్ల పిల్లలకు పెద్దలకు మంచిది కాదని, పుట్టినప్పటి నుండి రెండు సంవత్సరాల వ్యవధిలో బ్రెయిన్ అభివృద్ధి గురించి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగి ఉన్న ఆహారం తినాలని, చిన్నపిల్లలతో తక్కువ ఖరీదు ఉన్న పరికరాలతో బొమ్మలు చేయించాలని, పిల్లలకు తల్లులకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త టి వెంకమ్మ, గర్భిణీలు, తల్లులు పాల్గొనడం జరిగింది.





# అంజన్నకు విశేష పూజలు

**సింహాద్రిపురం ఏప్రిల్ 18సూర్య న్యూస్ :** అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువ జామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.



# వైద్య ఆరోగ్యానికి.. స్వచ్ఛత బాట

**ఎస్వీ వైద్య కళాశాలలో ఘనంగా స్వచ్ఛత దివస్ జల హారతి**

**పరిసరాల పరిశుభ్రతే సమాజానికి ఇచ్చే బహుమతి: ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవి ప్రభు**

**తిరుపతిఏప్రిల్ 18సూర్య న్యూస్ :** ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో పరిశుభ్రత అత్యంత కీలకమని ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ అదనపు వైద్య విద్య సంచాలకులు డాక్టర్ జి. రవి ప్రభు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం కళాశాల ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్ లో భాగంగా జల ధార - జల హారతి కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు, విద్యార్థులు సిబ్బంది కలిసి 'క్లీన్ అండ్ గ్రీన్' ప్రతిజ్ఞ చేసి, శ్రమదానంలో పాల్గొన్నారు. ఈ పక్షోత్సవాల్లో భాగంగా వైద్య విద్యార్థులు, సిబ్బంది స్వచ్ఛందంగా కళాశాల పరిసరాలను శుభ్రపరిచారు. వ్యర్థాలను తొలగించి, మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించే చర్యలు చేపట్టారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను అరికట్టవచ్చని ఈ సందర్భంగా చాటిచెప్పారు. డాక్టర్ రవి ప్రభు మాట్లాడుతూ స్వచ్ఛత అనేది కేవలం ఒక కార్యక్రమం కాదు, అది మన బాధ్యత. ప్రతి ఒక్కరిలో పరిశుభ్రత ఒక అలవాటుగా



మారినప్పుడే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుంది. మంచి పరిసరాలు ఉంటేనే మంచి ఆలోచనలు కలుగుతాయి అని హితవు పలికారు. వైద్య సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలను అభినందిస్తూ, ప్రజల సహకారం ఉంటేనే ఇలాంటి ఆశయాలు నెరవేరుతాయని తెలిపారు. ఈ



కార్యక్రమంలో మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డి.ఎస్.ఎన్. మూర్తి, సామాజిక వైద్య విభాగ వైద్యులు, అల్లైడ్ హెల్త్ సైన్స్ కౌన్సిల్ సిబ్బంది భారీ సంఖ్యలో వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యను వెంటనే
# పరిష్కరించండి

**పలమనేరు ఏప్రిల్ 18 సూర్యన్యూస్ :** మండలం లోని మొసలి మడుగు గ్రామంలో త్రాగునీటికి ఏళ్లతరబడిసతమతమవుతున్నారుపై వీధిలో ఉన్న యానాదులతోపాటు





వీధిలోని ప్రజలకు ఏళ్ల తరబడి త్రాగునీటికి అష్ట కష్టాలు పడుతున్నారు.గ్రామంలో రెండు త్రాగునీటి ట్యాంకులు ఉన్నాయి అందులో 1 రోడ్డు పక్కన గల నీళ్ళ ట్యాంక్ ను గత 20 ఏళ్ళకు ముందు అటవి శాఖ వారు నిర్మించారు. ప్రస్తుతం ఈ ట్యాంకు కు బండమీద ఇళ్ళ వద్ద బోరు నుంచి పైపులైన్ ద్వారా వచ్చే నీళ్ళను ట్యాంకుకు కనెక్షన్ ఇచ్చారు ట్యాంకు నుండి గ్రామానికి వచ్చే రిటర్న్ కనెక్షన్ లేనందున నీళ్ళు రావడం లేదు.ఈ ట్యాంకు శుభ్రం చేయడానికి నిచ్చెన లేక కొన్నోసార్లు కాకులు కోతులు నీటి ట్యాంకులో చనిపోయిన సందర్భాలు ఉన్నాయి.ఈ ట్యాంకును వెంటనే బాగుచేసి నీటి సరఫరా అందించాలి..? గ్రామంలో 2 వ ట్యాంకు గత 20 ఏళ్ళకు ముందు సత్య సాయి ట్రస్ట్ ద్వారా అప్పటి ప్రభుత్వం గ్రామానికి త్రాగు నీటి కొరకు నాశిరకంతో నిర్మించిన నీళ్ల ట్యాంకు గత పది సంవత్సరాలుగా పగుళ్లు ఏర్పడి ట్యాంక్ నుండి నీళ్ళు లీకేజీ కారణంగా ఈ ట్యాంకు పక్కన ఉన్న ఇళ్లపై.కరెంటు ట్రాన్స్ఫర్ పైన కూలడానికి సిద్ధంగా ఉంది.ఈ ట్యాంకు ఎప్పుడు ఇళ్ళపై కూలుతుందోనని పక్కనున్న ఇండ్లలోని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.గత కొన్నేళ్ళుగా ట్యాంకును శుభ్రం చేయడానికి కూడా భయపడి శుభ్రం చేయడం మానేశారు.ఈ విషయాన్ని పలుమార్లు సంబంధించిన అధికారులకు సమాచారం ఇచ్చారు వార్తా పత్రికల్లో కూడా ప్రచురించారు.కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామానికి కొత్తగా మంచినీళ్ళ ట్యాంకును నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.ప్రస్తుతం ఈ ట్యాంకు ద్వారా వచ్చే నీటి సరఫరా గ్రామానికి ఎక్కడికి చాలడం లేదు ట్యాంకు నుంచి వచ్చే నీళ్లు పూర్తిగా కిందికి వెళ్లిపోతున్నాయి పైనున్న వీది మిట్టగా ఉన్నందున నీళ్లు పూర్తిగా రావడం లేదు.వారం పది రోజులకు ఒకసారి రెండు మూడు బిందులు మాత్రమే వస్తున్నాయి.ఈ పైపు లైన్ డ్రైనేజీ క్రింద ఉన్నందున పైపులు పగిలిపోయి డ్రైనేజీ నీరంతా ఈ పైపులో పేరుకుపోయి నీళ్ళు రాకుండా పూర్తిగా బ్లాక్ అయిపోయి నీళ్ళు రావడం లేదు డ్రైనేజీ నీరంతా పైపులో చేరడంతో నీరంతా కలుషితమైనందున త్రాగడానికి ఏ మాత్రం పనికిరావు పై వీధిలో ఉన్న యానాదులతోపాటు వీధిలోని ప్రజలకు వయోవృద్ధులకు త్రాగునీటి అష్ట కష్టాలు తప్పడం లేదు.బండమీద నుండి డైరెక్ట్ గా వచ్చే నీళ్లను రోడ్డు దాటి తెచ్చుకోలేకపోతున్నారు.అది కూడా కరెంటు ఉన్న సమయంలో మోటార్ వేస్తేనే ఈ నీళు కూడా వస్తాయి ఈ డైరెక్ట్ కనెక్షన్ కు కొంతమంది ఇంటికి కొళాయి కనెక్షన్ ఇచ్చుకున్నారు. అందువలన ఈ నీళ్లు కూడా సక్రమంగా రావడం లేదు గ్రామంలోని త్రాగునీటి పబ్లిక్ కొళాయిలు పూర్తిగా పాడైనాయి కాస్తో కూస్తో వచ్చే నీళ్లు వచ్చినా కొళాయిలకు ట్యాపులు పూర్తిగా విరిగిపోవడంతో వృధాగా వెళ్ళే పరిస్థితిలో ఉన్నది వీటి మరమత్తులు వెంటనే చేపట్టాలి.గ్రామానికి త్రాగునీటి కొరకు గత ఏడాది సమ్మర్లో గ్రామ సమీపాన గల రోడ్డు పక్కన బోరు వేశారు.ఈ బోరు వేశారే కానీ సంవత్సరం పైబడుతున్నా ఇంతవరకు గ్రామానికి నీటి సప్లై అందించలేదు ఈ బోరుకు కొత్తగా నీళ్ళ ట్యాంకును నిర్మించి గ్రామానికి త్రాగునీటికి ఈ బోరు నుంచి పైపులైన్ వెంటనే చేపట్టి గ్రామానికి త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని పలమనేరు యం పి డి ఓ కి కూడా చెప్పాము ఆయన కూడా గ్రామానికి వచ్చి స్వయానా పరిశీలించి సాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని చెప్పారు.ఈ విషయాన్ని పెంగరగుంట పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ కి కూడా అనేక సార్లు చెప్పాము. ఆమె గత 20 రోజులకు ముందు ఇంటి ఇంటి పన్ను వసూళ్లకు రెండు మూడు సార్లు గ్రామానికి వచ్చారు.ఆమె స్వయంగా పరిశీలించి రెండు మూడు రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.కావున జిల్లా కలెక్టరు.మరియు సంబంధిత అధికారులు స్పందించి గ్రామానికి త్రాగు నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని యానాదులతో పాటు గ్రామస్తులు కోరుతున్నారు.

## స్వాతి నక్షత్రం వేళ సింహాద్రిపురంలో విశేష హోమాలు

**సింహాద్రిపురం ఏప్రిల్ 18సూర్య న్యూస్ :** శ్రీ ప్రసన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం స్వాతి నక్షత్రం సందర్భంగా పంచామృత అభిషేకం, గణపతి హోమం, కలశ



పూజలు వేద పండితుల ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. ఆలయ కమిటీ ప్రెసిడెంట్ వేణుగోపాలరెడ్డి, ధర్మకర్త సూర్యనారాయణరెడ్డి, పలువురు దంపతులు పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## భూగర్భ జలాల పెంపునకు...
# జలధార కీలకమవ్వాలి

**క్షేత్రస్థాయిలో ఉపాధి పనులను పరిశీలించిన డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్**

**గోకులం షెడ్లకు కచ్చితంగా నీటి తొట్టెలు నిర్మించాలి**

**పిచ్చాటూరు ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** మండలంలోని పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సి.వి. శ్రీనివాస ప్రసాద్ శనివారం




ఆకస్మికంగా తనిఖీ చేశారు. గొల్ల కండ్రిగ వద్ద బొల్లి తిప్ప గుట్ట అంచుల్లో జలధార పథకం కింద తీస్తున్న కందకాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం కొత్త గొల్ల కండ్రిగలో లబ్ధిదారుడు నాగయ్య నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డును సందర్శించి పనుల నాణ్యతను తనిఖీ చేశారు ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ.. వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపజేసి భూగర్భ జలాలను పెంపొందించేందుకు జలధార పనులు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఉపాధి కూలీలకు గిట్టుబాటు ధర లభించేలా క్షేత్ర సహాయకులు పర్యవేక్షించాలని సూచించారు. ఎండల తీవ్రత దృష్ట్యా పనులు చేసే చోట కూలీలకు తాగునీరు, నీడ వంటి మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. గోకులం షెడ్ల విషయంలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యను పీడీ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో నిర్మించిన షెడ్లకు నీటి తొట్టెలు ఉండేవని, ప్రస్తుతం రెండో విడతలో వాటిని ఏర్పాటు చేయడం లేదని ఫిర్యాదు చేయగా.. పీడీ తక్షణమే స్పందించారు. నూతనంగా నిర్మించే గోకులం షెడ్లకు కచ్చితంగా నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని ఉపాధి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 100 శాతం పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు పథకం పూర్తిస్థాయిలో అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓలు చంద్రశేఖర రాజు, నాగభూషణమ్మ, సాంకేతిక సహాయకులు ఈశ్వర్ రెడ్డి, ధనుంజయులు, శ్రీదేవి,ఫీల్డ్ అసిస్టెంట్ సుమతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసగించడంలో చంద్రబాబు దిట్ట

**మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి**

**నెల్లూరు/తోటపల్లిగూడూరు ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** చంద్రబాబు నాయుడు ప్రజలను నమ్మించి మోసగించడంలో దిట్ట అని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. శనివారం ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలోని తోటపల్లి గూడూరు మండలం, మాచర్లవారి పాలెం మరియు కొత్తపాలెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను కాకాణి దృష్టికి తీసుకువచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్నా..ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు కాకపోవడంతో వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు అని చెప్పారు..పంటలకు గిట్టుబాటు ధర లేక దళారుల చేతిలో మోసపోతున్నామని, అప్పుల ఊబిలో కూరుకుపోతున్నామని రైతులు వాపోయారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో జగన్ ప్రభుత్వం ఆక్వా రైతులందరికీ యూనిట్ విద్యుత్ ?1.50లకే అందిస్తే, నేడు కూటమి ప్రభుత్వం కొందరికే పరిమితం చేసి ఆక్వా రంగాన్ని





దెబ్బతీస్తోందని కాకాణి మండిపడ్డారు.జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ వంటి భవనాలు నేడు నిరాదరణకు గురై కళతప్పుతున్నాయని కాకాణి ఆవేదన వ్యక్తం చేశారు. "సచివాలయ వ్యవస్థ లాంటి అద్భుతమైన ఆలోచన చేయడానికి చంద్రబాబుకు వంద జన్మలెత్తినా సాధ్యం కాదు. జగన్ కి మంచి పేరు వస్తుందనే కుళ్లుతోనే ఈ వ్యవస్థను చంద్రబాబు నీరుగారుస్తున్నారు," అని ఆయన ధ్వజమెత్తారు .ప్రభుత్వ పెద్దల ఒత్తిడికి తలొగ్గి పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్న అధికారులపై కాకాణి ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారులు ప్రజలందరినీ సమదృష్టితో చూడాలి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తే భవిష్యత్తులో విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకుంటాం. తప్పు చేసిన వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదు.

**వైఎస్ఆర్సీపీ గెలుపు ఖాయం:** రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం, జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని కాకాణి ధీమా వ్యక్తం చేశారు. సంక్షేమం, అభివృద్ధి మళ్లీ ప్రజల ముంగిటకే వస్తాయని, అధికారం ఉన్నా లేకపోయినా తాము ప్రజలకు అండగా ఉంటామని ఆయన భరోసా కల్పించారు.

# ఉండవల్లిలో మర్యాదపూర్వక భేటీ

**లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన యువ నాయకుడు అభిరామ్**

**యువతకు మరిన్ని అవకాశాలు కల్పిస్తాం: నారా లోకేష్**

**తూర్పుగోదావరి/ రాజానగరం ఏప్రిల్ 18సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వారిని రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ




నాయకుడు పెందుర్తి అభిరామ్ ఈరోజు ఉండవల్లిలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా లోకేష్ గారి నాయకత్వం, కృషి, నిబద్ధత పట్ల అభిరామ్ ప్రశంసలు వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేష్ గారు నియమితులైన సందర్భంగా ఆయనకు అభిరామ్ శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, యువతలో చైతన్యం తీసుకురావడంలో లోకేష్ గారి పాత్ర కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధిలో యువత భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. భవిష్యత్తులో యువతకు ఉపాధి, విద్య, సాంకేతిక రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. యువ నాయకులు ముందుకు వచ్చి ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ భేటీ సందర్భంగా స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొని లోకేష్ వారిని అభినందించారు.

# త్రాగునీటిలో మురుగునీరు

**జగ్గయ్యపేట ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మండలంలోని షేర్ మొహమ్మద్ పేట లో గ్రామపంచాయతీ సరఫరా చేసే నీటిలో మురుగునీరు కలుస్తున్నాయని ఆ గ్రామంలోని




మహిళలు గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్ సుల్తానా కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ సైదిరెడ్డి బజార్ లో గ్రామపంచాయతీ నుండి వచ్చే తాగునీరులో మురికి నీరు వస్తుందని, పైపులు లీకేజీ అవటంవల్ల మురికి నీరు కలుషితమై ఇలా వస్తున్నాయని, ఈ విషయాన్ని గురించి గతంలో గ్రామపంచాయతీ అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకున్న దాఖలా లేవని, కనీసం ఈ నీరు వాడుకోవటానికి సైతం ఉపయోగించడం లేదని తక్షణమే గ్రామపంచాయతీ అధికారులు స్పందించి మురికి నీరు రాకుండా స్వచ్ఛమైన నీరు వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి సుజాత, ఎం కవిత, ఎం సునీత, నరసమ్మ, రాధిక, ఎం తులసమ్మ, బి నాగమ్మ, షేక్ రజియా, ఇమాంబి, గోవిందమ్మ, సిపిఎం పార్టీ నాయకులు కోట కృష్ణ పాల్గొన్నారు.

# భక్త జనంతో ఏడువారాల వెంకన్న వైభవం

**ఏడువారాల నోము ఏడేడు జన్మల పుణ్యఫలంతో లక్షలాది భక్తులతో వాడపల్లి వెంకన్న స్వామి**

**కోనసీమ/ఆత్రేయపురం ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** కోనసీమ తిరుమల తిరుపతి వాడపల్లి వెంకన్న ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఏడు వారాలు ఏడు ప్రదక్షిణాలు ఏడ






శనివారాలుగా విరజల్లుతున్న వెంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం లక్షలాదిగా భక్తులు భారీగా తరలివచ్చారు. అలాగే తనుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కుటుంబ సమిత వచ్చి





స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాద స్వీకరించారు. తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు తెల్లవారుజామున మూడు గంటల నుండి వెంకటేశ్వర స్వామి దర్శనానికి క్యూ కట్టారు. అర్చకులు స్వామివారిని తెల్లవారుజామున 3 గంటలకు మేలుకొలిపి సుప్రభాత సేవ కార్యక్రమం నిర్వహించి హారతులు ఇచ్చి దర్శన భాగ్యాన్ని భక్తులకు కల్పించారు. ఆలయ చైర్మన్ ముదునూరు వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, పాలక మండల సభ్యులు, ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాలు పర్యవేక్షిస్తూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సౌకర్యాలు కల్పించారు. చంటి పిల్లలకు పాలు బిస్కెట్లు, వృద్ధులకు మజ్జిగ మంచినీళ్లు దేవస్థానం ఇబ్బంది అందజేశారు. దొంగల బారిన పడకుండా ఏడు ప్రదర్శనాలు చేసే భక్తులకు మైకులలో ఎప్పటికప్పుడు దొంగలున్నారు, జాగ్రత్త అంటూ అవగాహన అవగాహన కల్పించారు. ఆలయ పరిసరాలలో చలివేంద్రాలు, మజ్జిగ ఏర్పాటు చేశారు. సుమారు లక్ష పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

# జగ్గంపేటలో ఈనెల 20న ముఖ్యమంత్రి ఘనంగా జన్మదిన వేడుకలు

**500 మందితో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు...రక్తదాతలకు సర్టిఫికెట్లు, ఐడి కార్డులు పంపిణీ**

**76వ జన్మదినం సందర్భంగా 76 రకాల స్వీట్స్ పంపిణీ...ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు**

**జగ్గంపేట ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** జగ్గంపేట రావులమ్మ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ 20 రాష్ట్రానికి ఒక సమర్థ నాయకుడిని అందించిన ప్రత్యేకమైన రోజు అని పేర్కొన్నారు. ముందస్తుగా ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జగ్గంపేట టిడిపి కార్యాలయంలో విస్తృతంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడంతో పాటు సుమారు 500 మందితో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్త సేకరణ చేపడతామని తెలిపారు. రక్తదానం చేసిన వారికి ఎన్టీఆర్ ట్రస్ట్ నుండి సర్టిఫికెట్‌లు, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఐడి కార్డులు అందజేస్తామని వెల్లడించారు.అదేవిధంగా ముఖ్యమంత్రి 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యేలు, అధికారులు,





టిడిపి ముఖ్య నాయకులకు 76 రకాల స్వీట్స్‌తో ప్రత్యేక స్వీట్ బాక్స్‌లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి దీర్ఘాయుష్షుతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అడప భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, దాపర్తి సీతారామయ్య, నకిరెడ్డి సూర్యవతి, కేసిరెడ్డి శ్రీను, ఆడప తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల కోసం మినీ ఫ్రిడ్జ్ ని బహూకరించిన
# కత్తిరిమల ప్రభాకర్ చౌదరి

**పామిడి ఏప్రిల్ 17 సూర్య న్యూస్:** మండల పరిధిలో కత్తిరిమల గ్రామాలకు చెందిన కత్రిమల ప్రభాకర్ చౌదరి శనివారం పంచాయతీ కార్యాలయానికి వచ్చే ప్రజల కోసం దాదాపు పదివేల రూపాయలు మినీ ఫ్రిడ్జిని సొంత నిధులతో బహుకరించారు. ఈ ఫ్రిడ్జ్ ని ఎంపీడీవో కే జోష్నా చేతుల మీదుగా ప్రారంభించారు అనంతరం ఎంపీడీవో తేజస్ గా మాట్లాడుతూ వేసవి ఎక్కువ ఉండటంతో వచ్చే ప్రజల కోసం ప్రభాకర్ చౌదరి ఎంతో దుడ సంకల్పంతో ఆలోచన చేసి ఫ్రిడ్జిని బహుకరించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అశ్వత్థమ నాయుడు,పట్టణ కన్వీనర్ బి.మోహన్ కృష్ణ, పాన్ బిడా బాబా తదితరులు పాల్గొన్నారు.



### భక్తిశ్రద్ధలతో మందపల్లి మందేశ్వర స్వామి ఆలయంలో
# భక్తులు తైలాభిషేకం

**కోనసీమ/కొత్తపేట ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలంలో ఉన్న మందపల్లి శనీశ్వరాలయం (శ్రీ మందేశ్వర స్వామి ఆలయం) అత్యంత ప్రసిద్ధ శని క్షేత్రం. శని దోషాలు, ఏలినాటి శని నివారణకు భక్తులు ఇక్కడ తైలాభిషేకం చేస్తారు. శని దేవుడు ఇక్కడ శివుడిని ప్రతిష్ఠించి పూజలు చేశాడు. శనిదేవునికి ఇష్టమైన నువ్వుల నూనెతో శివలింగానికి తైలాభిషేకం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు చేస్తూ ఉంటారు. ఇలాంటి ప్రపంచ పుణ్యక్షేత్ర ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తైలాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఇలాంటి ఆలయ దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహాయక కమిషనర్ దారపురెడ్డి సురేష్ బాబు, ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. వివిధ దర్శనాలు ద్వారా 2,96,369 ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు.





### నూతన అదనపు కోర్టు భవనం ప్రారంభించిన
# హైకోర్టు న్యాయమూర్తులు

**నందికొట్కూర్ ఏప్రిల్ 18 సూర్య న్యూస్** పట్టణంలో నందికొట్కూరు సీనియర్ సివిల్ మరియు జూనియర్ సివిల్ కోర్టుల సముదాయ ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అదనపు కోర్టు భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి. కృష్ణ మోహన్ , జస్టిస్ కె. శ్రీనివాస రెడ్డి మరియు జస్టిస్ ఎ. హరి హర నాథ శర్మ శనివారం ముఖ్య అతిథులుగా హాజరై భవనాన్ని ప్రారంభించారు. కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా వారు నందికొట్కూరులో పర్యటిం చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా 88 అదనపు కోర్టులను ఏర్పాటు చేసే విధంగా ఆదేశాలు ఇవ్వగా ప్రభుత్వం ఉమ్మడి కర్నూలు జిల్లాలో 21 అదనపు కోర్టు భవన నిర్మాణాలకు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా నందికొట్కూరు సివిల్ మరియు జూనియర్ సివిల్ కోర్టుల సముదాయ ఆవరణంలో ఒక నూతన అదనపు కోర్టు భవనాన్ని శనివారం హైకోర్టు న్యాయమూర్తులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో వారు మాట్లాడుతూ న్యాయవ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కొత్త కోర్టు ల ఏర్పాటు కీలకంగా మారుతుందని న్యాయవాదులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారిని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షేరాన్ మర్యాదపూర్వకంగా కలిసి , పూల మట్కక్కలను అందజేసి స్వాగతం పలికారు. వేద పండితులు పూర్ణ కుంబంతో స్వాగతం పలికారు. అనంతరం సర్వమత పార్దనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ప్రధాన నాయమూర్తి జి. కబర్థి, నందికొట్కూరు సివిల్ మరియు జూనియర్ సివిల్ జడ్జి లు, శోభ రాణి, దివ్య, ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్,నందికొట్కూర్ అర్బన్ రూరల్ సిఐలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, టీ సుబ్రహ్మణ్యం, మిడుతూరు, నందికొట్కూరు, జూపాడుబంగ్లా, బ్రాహ్మణ కొట్కూరు, ముచ్చుమర్రి ఎస్సైలు ఓబులేష్, చంద్రశేఖర్, మల్లికార్జున,మణికంఠ,నరేంద్ర, బార్ సోసియేషన్ ప్రెసిడెంట్ శరభయ్య, విజయ్ కుమార్, చెరుకు వెంకటేశ్వర్లు భాస్కర్, వెంకటేశ్వర్లు, వెంకటరాముడు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





### ర్యాలీ ఉమా కమండలేశ్వర స్వామి...
# కళ్యాణం పందిరి రాట ముహూర్తం

**కోనసీమ/ఆత్రేయపురం ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** ర్యాలీ ఉమా కమండలేశ్వర స్వామి దివ్య కళ్యాణ ప్రారంభోత్సవానికి పందిరి రాట ముహూర్తాన్ని నిర్వహించారు. శనివారం ఆలయం చైర్మన్ బందెల సత్తి పండు, ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి , ధర్మకర్తల మండల సభ్యులు కలిసి, ఆలయం ఎదుట పందిరి రాట వేశారు. ఈ సందర్భంగా ఈవో చైర్మన్ మాట్లాడుతూ, 27 తారీకు నుండి వార్షిక దివ్య కళ్యాణోత్సవములు 5 రోజులపాటు ప్రారంభం కాను న్నాయన్నారు . 27 తారీఖున స్వా మి వారి దివ్య కళ్యాణ మహోత్సవం, 29 తారీఖున స్వామి వారి సదస్సు, 1 తారీఖున స్వామివారి దీప ఉత్సవముతో, కళ్యాణ ఉత్సవాలు పూర్తి చేయబడతాయన్నారు, ఈ కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కళ్యాణానికి ప్రతి ఒక్క భక్తులు పాల్గొని ఆ పరమశివుడు ఆశీస్సులు పొందాలని కోరారు.





# నీటి సంరక్షణ సుస్థిర ఆంధ్రకి మార్గం

**బిక్కవోలు ఏప్రిల్18 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎండిఓ శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వ ర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బిక్కవోలు మండల పరిషత్ కార్యాలయం నందు "జలధార జల హారతి"కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షురాలు తేతలి సుమ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్ కర్రి సత్య గౌరి, రాష్ట్ర ఎడ్యుకేషన్ ఇన్ఫా సెక్షన్ డెవలప్మెంట్ డైరెక్టర్ బేరావేణమ్మ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ఆవరణలో ఉన్న ఇంకుడు గుంట శుభ్రపరిచి వర్షపు నీరు దానిలో వెళ్ళుటకు పరిసరాలు అన్నిటినీ శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పరిపాలన అధికారి, ఏపీఎం, ఏపీఓ, ఉపాధి హామీ కూలీలు, బిక్కవోలు స్వర్ణ గ్రామ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.






# ఎడ్ మెడ్ ఏఐ హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వైద్య విద్యార్థుల కు అధునాతన మెళకువలు**

**కర్నూలు ఏప్రిల్ 18సూర్య న్యూస్ :** అధ్యాపకుల స్కిల్స్ ను అభివృద్ధి పరిచేందుకు ఉపయోగ పడుతుందని ఎడియంఇ ఒ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా. కె. చిట్టి నరసమ్మ అన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ద్వారా పైలెట్ ప్రాజెక్టు కింద కేఎంసీ ఎంపిక కాగా గత నాలుగు రోజులుగా ఈ బృందం కాలేజీలోని 19 విభాగాల హెచ్ ఓ డి లకు అసోసియేట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు, శిక్షణ ఇచ్చి అందరికీ లాగిన్లు ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా కాలేజీలోని మూడు సంవత్సరాల వైద్య విద్యార్థులకు కూడా పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి అందరికీ లాగిన్లు ఇవ్వడం జరిగింది. నాలుగు రోజుల శిక్షణ అనంతరం ప్రిన్సిపల్ ను కలిసి జరిపిన కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. అన్ని డిపార్ట్మెంట్లను కవర్ చేసినందుకు ప్రిన్సిపల్ వారిని అభినందించడం జరిగింది. హెడ్ మెడ్ ఏఐ రూపకర్త ఇదే కాలేజీ పూర్వ విద్యార్థి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కాలేజీ ప్రిన్సిపల్ పైలెట్ ప్రాజెక్టు మోడల్ ఆఫీసర్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సింధియా శుభప్రద సహకారం తో హాండ్స్ ఆన్ ట్రైనింగ్ విజయవంతంగా పూర్తి చేశామని దీనికి అన్ని విభాగాల అధిపతులుసిబ్బంది చక్కటి సహకారం అందించారని తెలిపారు. దీని ద్వారా బోధన ప్రక్రియలు విద్యార్థుల అభ్యసనము నిరంతరం చేయడం జరుగుతుందని తెలిపారు. ఏడ్ మెడ్ బృందం లో అఖిల్, కేనా కేశవాణి, మౌనీక,, పవన్, అనిమేష్ లు వున్నారు.




### అగ్నిమాపక వారోత్సవాల ఐదవ రోజు
# జగ్గంపేటలో కార్యక్రమాలు

**గ్యాస్ ఏజెన్సీలు,పెట్రోల్ బంక్‌లలో అగ్ని ప్రమాదాలపై అవగాహన**

**జగ్గంపేట ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా జగ్గంపేట అగ్నిమాపక కేంద్రంలో ఐదవ రోజు కార్యక్రమాలు శనివారం నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో భాగంగా అగ్నిమా పక అధికారి మరియు సిబ్బంది వాహనంతో అగ్నిమాపక కేంద్రం నుండి బయలుదేరి జోగేశ్వరి గ్యాస్ ఏజెన్సీ, హెచ్ పి పెట్రోల్ బంక్, దేవి ఫిషరీస్ ప్రాంతాలకు వెళ్లారు. అక్కడ అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవించిన సందర్భంలో వాటిని ఎలా నియంత్రించాలో ప్రాక్టికల్ డెమో ద్వారా చూపించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఫైర్ ఆఫీసర్ ఆర్. చంద్రశేఖర్ తో పాటు పి. శ్రీనివాసరావు, కె.వి.వి. శేఖర్, డి. నానాజీ, ఎన్‌వీవీఎస్ నారాయణ, ఎం. సురేష్, డి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





# మానవసేవే మాధవసేవ: రజిని ట్రస్ట్

**ధర్మవరం ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మానవసేవే మాధవ సేవ అని, అన్నదానం మహాదానముతో సమానమని రజనీ ట్రస్ట్, రక్త బంధం ట్రస్ట్ నిర్వాహకులు కన్నా వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసు పత్రిలో అన్నదాన కార్యక్రమంలో ఈ సంవత్సరంలో దాదాపు 318 వ సారి నిర్వహించడం జరిగింది అలాగే ఈ రోజున శ్రీ పద్మణి రాఘవేంద్ర వారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్విస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం కేత లోకేష్, వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. దాదాపు 80 మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. దాత లు సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ పంపిణీ జరిగింది అని తెలిపారు. అనంతరం దాతలకు కేతా లోకేష్, కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్నా వెంకటేష్,, రఘు, కేశవ, కేత లోకేష్, చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





### కొత్తూరు సుబ్బరాయుడు సన్నిధిలో
### టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ దంపతులు
# ప్రత్యేక పూజలు

**పాణ్యం ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** మండలం పరిధిలోని ఎస్ కొత్తూరు గ్రామంలో వెలిసిన ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో టీటీడీ బోర్డు సభ్యుడు, మాజీ జడ్పీ చైర్మన్ మల్లెల రాజశేఖర్ దంపతులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ సిబ్బంది ఆలయ మర్యాదలైన పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు పలు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపము నందు శాలువాలు, శేష వస్త్రములు, పూలమాలతో ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదం, ప్రతిమ, కంకణ ధారణ చేసి వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు క్రిష్ణయ్య స్వామి, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# చర్లలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

**- దొడ్డి తాతారావు డిమాండ్**

**చర్ల ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మండలంలో ఫైర్ స్టేషన్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో పెరుగుతున్న అగ్ని ప్రమాదాల ముప్పును దృష్టిలో ఉంచుకుని ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2023 అసెంబ్లీ ఎన్నికల సమ యంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చర్లకు ఫైర్ స్టేషన్, డిగ్రీ కళాశాల, ఒద్దిపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడిచినా ఆ హామీలు అమలు కాలేదని ఆయన విమర్శించారు. ప్రస్తుతం ఏప్రిల్, మే నెలల్లో తీవ్రమైన ఎండలు ఉండటం తో అగ్ని ప్రమాదాల అవకా శాలు అధికంగా ఉన్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో చర్లలో ఫైర్ స్టేషన్ లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. అత్య వసర పరిస్థితుల్లో భద్రాచలం నుండి ఫైర్ ఇంజన్ రావ దానికి చాలా సమయం పడుతుందని, అప్పటికి ఇళ్లు, సామాన్లు పూర్తిగా దగ్ధమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫైర్ స్టేషన్ ఏర్పాటు తక్షణం సాధ్యం కాకపోతే కనీసం ఒక ఫైర్ ఇంజన్‌ను చర్లలో ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. అగ్ని ప్రమాదాల్లో ఇళ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం తగిన సహాయం అందించడం లేదని, కేవలం వెయ్యి నుంచి రెండు వేల రూపాయలు ఇచ్చి చేతులు దులుపు కుంటుందని విమర్శించారు. ఇళ్లు కోల్పోయిన కుటుంబా లు మళ్లీ సాధారణ జీవితం ప్రారంభించడానికి రెండు నుంచి మూడు సంవత్స రాలు పడుతోందని తెలిపారు. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన పలు హామీలను కూడా అమలు చేయడం లేదని దొడ్డి తాతారావు ఆరోపించారు. ప్రతి ఇంటిలో ఒక మహిళకు రూ.2,500 ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పినా ఇప్పటివరకు అమలు కాలేదన్నారు. అలాగే వితంతువులు, ఒంటరి మహిళలు పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని, జీవనోపాధి కోసం రుణాలు అందిస్తామని, నెలకు రూ.3,600 నిరుద్యోగ భృతి ఇస్తామని ఇచ్చిన హామీలు కూడా అమలు కాలేదని ఆయన అన్నారు. ఉద్యోగ అవకాశాలు లేక యువత తీవ్ర ఇబ్బందులు పడుతోం దని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ముఖ్యంగా చర్లలో ఫైర్ స్టేషన్ లేదా కనీసం ఫైర్ ఇంజన్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని దొడ్డి తాతారావు డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణ భద్రతపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకూడదని ఆయన అన్నారు.



## నగరానికి మెరుగైన
# తాగునీటి సరఫరా

**వేసవిని దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు**

**రూ.3.06 కోట్లతో ఓవర్ హెడ్ ట్యాంక్ ప్రారంభం**

**రాజమహేంద్రవరం ఏప్రిల్ 18సూర్య న్యూస్:** రాజమండ్రిలోని పలు డివిజన్లకు తాగునీటి సరఫరా మెరుగుదలకు కీలక ముందడుగు పడింది. టింబర్ యార్డ్





ప్రాంతంలో నిర్మించిన 1000 కిలోలీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంక్‌ను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. 15వ ఫైనాన్స్ కమిషన్ నిధుల ద్వారా రూ.3.06 కోట్ల వ్యయంతో ఈ ట్యాంక్ నిర్మాణం పూర్తయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంతవరకు సీతంపేట ఓవర్ హెడ్ ట్యాంక్‌పై ఆధారపడి ఉన్న 34 నుంచి 42వ వార్డులకు తగిన నీటి సరఫరా అందించడంలో ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు. ముఖ్యంగా ఎత్తైన ప్రాంతాల కారణంగా రోజుకు రెండు పూటలూ నీటి సరఫరా సక్రమంగా అందలేదని పేర్కొన్నారు. కొత్త ట్యాంక్ ద్వారా 34, 40, 41 వార్డులకు పూర్తిస్థాయిలో నీరు అందించడంతో పాటు సమీప ప్రాంతాల అవసరాలు కూడా తీర్చనున్నట్లు చెప్పారు. సీతంపేట ట్యాంక్‌తో అనుసంధానం ద్వారా ఉదయం, సాయంత్రం కనీసం ఒక్కో గంట చొప్పున నీటి సరఫరా నిరంతరంగా అందేలా ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. వేసవి కాలంలో పెరిగే నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించామని తెలిపారు. నీటి శుద్ధి కేంద్రంలో విద్యుత్ అంతరాయం వచ్చినా సరఫరా ఆగకుండా ఉండేందుకు రూ.1 కోటి వ్యయంతో జనరేటర్‌ను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదనంగా, క్వారీ ప్రాంతానికి శాశ్వత పరిష్కారంగా అమృత్ 2.0 పథకం కింద రూ.95 కోట్లతో 20 ఎంఎల్డీ సామర్థ్యంతో కొత్త నీటి వ్యవస్థను అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ, ఈ రిజర్వాయర్ ద్వారా సుమారు ఏడు వార్డులకు రోజుకు రెండు పూటలూ కనీసం ఒక్కో గంట నీటి సరఫరా అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వేసవిలో తక్కువ వర్షపాతం, పెరిగిన అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్ట్ ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. రాబోయే పుష్కరాల సందర్భంగా నగరానికి వచ్చే భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి సరఫరా సామర్థ్యాన్ని పెంచడం అత్యవసరమని అధికారులు వివరించారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

## జనగణన-2027 విజయవంతానికి
# శిక్షణ కీలకం

**: కలెక్టర్ ఓ.ఆనంద్**

**అనంతపురం ఏప్రిల్ 18సూర్య న్యూస్ :** జనగణన-2027 ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు సమగ్రంగా శిక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సూచించారు. భా రత ప్రభుత్వ హోం వ్యవ హారాల మంత్రిత్వ శాఖ మరి యు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జనగణన కార్యక్ర మాన్ని ఎటువంటి లోపాలు లేకుండా చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. శనివారం పెద్దవడుగూరు మండలంలోని గుత్తి సమీపంలోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ నెల 18, 19, 20 తేదీలలో మూడు రోజుల పాటు జరుగుతున్న ఈ శిక్షణలో పెద్దవడుగూరు మండలానికి చెందిన ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శిక్షణలో చెప్పిన అంశాలను జాగ్రత్తగా గ్రహించి అమలు చేయాలని సూచించారు. జనగణన సమయంలో ప్రజల్లో నమ్మకం, విశ్వాసం కలిగించే విధంగా వ్యవహరించాలని తెలిపారు. ఎటువంటి అవాంతరాలు లేకుండా పనులు సాగేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. స్వీయ గణనపై ప్రజలకు అవగాహన కల్పించడం కూడా ముఖ్యమని పేర్కొంటూ, గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంతో కలిసి విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ స్వీయ గణనలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఉషారాణి, కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్టీ సేవలకు గుర్తింపుగా...
# జరిపిటి నరసింహులు రాష్ట్ర కార్యదర్శి-ఘన సన్మానం

**ఓబుళదేవర చెరువు ఏప్రిల్ 18సూర్య న్యూస్ :** పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడ మండలం మస్కవంకపల్లి గ్రామానికి చెందిన జరిపిటి నరసింహులు ఎల్‌ఐసీ, తెలుగుదేశం పార్టీకి దీర్ఘకాలంగా అందిస్తున్న నిబద్ధతతో కూడిన సేవలను గుర్తించి నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, కార్యకర్తలతో సత్సంబంధాలు నెలకొ ల్పి పార్టీ అభివృద్ధికి కీలకంగా పనిచేసినందుకు ఈ పదవి లభించినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓడీసీ మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు, వడ్డెర సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జరిపిటి నరసింహులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు, ఆయన పార్టీ పట్ల చూపుతున్న నిబద్ధత, కృషిని కొనియాడుతూ మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన నరసింహులు, తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే పుట్టపర్తి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, వడ్డెర సంఘానికి చెందిన తన కుల బంధువులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# జనగణనపై శిక్షణ కార్యక్రమం..

**అనంతపురం ఏప్రిల్ 18సూర్య న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఉన్నత పాఠశాలలో సెన్సెస్ 2027 లో భాగంగా శనివారం జనగణనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డిఆర్ఓ ఏ.మలోల పాల్గొ న్నారు. ఈనెల 18 నుంచి జనగణన-2027పై ఎన్యుమరే టర్స్, సూపర్వైజర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తుండగా, ఆత్మకూరు మండలానికి చెందిన ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్లు ఈ శిక్షణా కార్యక్రమాన్ని జాగ్రత్తగా విని ఉపయోగించుకోవాలన్నారు.

# స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం

**ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘన స్వాగతం...మంత్రులు,ఎమ్మెల్యేలతో బత్తుల బలరామకృష్ణ**

**రాజమహేంద్రవరం సిటీ ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** నిడదవోలు నియోజకవర్గంలో నిర్వహించిన "స్వర్ణాంధ్ర--







స్వచ్ఛఆంధ్ర" కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వారికి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా సహచర మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి రాజనగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఘన స్వాగతం పలికారు. కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ అంశాలపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి వివరించారు. "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం ద్వారా రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, అభివృద్ధి దిశగా తీసుకెళ్లడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగమిస్తున్నదని తెలిపారు. ప్రజల భాగ స్వామ్యంతో ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పార్లమెంట్‌లో ప్రతిపక్షాల ఐక్యత131వ
# రాజ్యాంగ సవరణపై-బీజేపీకి ఎదురుదెబ్బ

**డీలిమిటేషన్ అంశంపై దేశవ్యాప్తంగా చర్చ**

**రాజమహేంద్రవరం ఏప్రిల్ 18సూర్య న్యూస్:** భారత పార్లమెంట్‌లో జరిగిన పరిణామాలు దేశ రాజకీయాల్లో కీలక మలుపు తిరిగే సూచనలుగా మారాయి. మహిళా బిల్లు పేరుతో



తీసుకువచ్చిన 131వ రాజ్యాంగ సవరణ తీర్మానం సందర్భంగా ప్రతిపక్ష పార్టీలు ఐక్యంగా నిలిచి ప్రభుత్వానికి గట్టి ప్రతిఘటన తెలిపాయి. ఈ పరిణామాన్ని ప్రజాస్వామ్య పరిరక్షణ దిశగా ముఖ్యమైన అడుగుగా విశ్లేషిస్తున్నారు. డీలిమిటేషన్ అంశాన్ని ఈ సవరణలో భాగంగా తీసుకురావాలన్న ప్రయత్నంపై ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. 2011 జనాభా లెక్కల ఆధారంగా లేదా ప్రస్తుత స్థానాల సంఖ్య పెంపు ద్వారా జరిగే డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లే అవకాశముందని పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌తో పాటు ఇతర మిత్రపక్షాలు కలిసి బిల్లుకు వ్యతిరేకంగా ఓటింగ్ కోరగా అవసరమైన రెండువంతుల మెజారిటీ సాధించడంలో ప్రభుత్వం విఫలమైంది. ఈ పరిణామం దేశ రాజకీయాల్లో భవిష్యత్ అధికార మార్పిడికి సంకేతంగా భావిస్తున్న రాజకీయ విశ్లేషకులు ఉన్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని కొన్ని ప్రధాన పార్టీలు బిల్లుపై స్పష్టమైన వ్యతిరేకత చూపకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. రాష్ట్రానికి రాజకీయ, ఆర్థిక పరమైన ప్రభావాలు ఉంటాయని తెలిసినా ఆ పార్టీలు అనుకూల వైఖరి అవలంబించడంపైవిమర్శలువ్యక్తమవుతున్నాయి. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును వెంటనే అమలు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. పార్లమెంట్‌లో కనిపించిన ప్రతిపక్షాల ఐక్యత రాబోయే రోజుల్లో కూడా కొనసాగాలని, ప్రజాస్వామ్య విలువలు కాపాడాలని పలువురు నాయకులు అభిప్రాయపడుతున్నారు.

## మానవ మనగడకు జలమే
# జీవనాధారం... ఎమ్మెల్యే గిత్త

**నీటిని పొదుపుగా వాడుకొని జల సంరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరం.**

**స్వచ్ఛ నందికొట్కూరు కు ప్రజలు సహకారం అందించాలి**

**నందికొట్కూర్ ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** మానవ మనుగడకు జలమే ఆధారం అని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య అన్నారు. శనివారం నందికొట్కూరు





పట్టణంలోని 13వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి బోరుకు జల హారతి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో వేసవిలో నీటి సమస్య తీర్చేందుకు త్రాగునీటి బోర్ల పునరుద్ధరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. మారుతున్న సాంకేతికతను ఎప్పటికప్పుడు వినియోగించుకొని నీటి కొరత తీర్చేందుకు, నీటి సంరక్షణకు చర్యలు చేపట్టేందుకు యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ నీటి సంరక్షణ చర్యల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యంగా వాతావరణం మార్పుల్లో భాగంగా ఉపరితలంలో లభించే నీరు లభ్యత తగినంతగా లేకపోవడంతో భూగర్భ జలాల అడగండిపోవడం కీలకమైన సమస్యగా ఉన్నాయని ఎమ్మెల్యే జయసూర్య అన్నారు . అనంతరం స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా తడి పొడి చెత్త కుండీలో వాడకంపై పర్యావరణ పరిరక్షణ పరిశుభ్రతలపై 13వ వార్డు ప్రజలతో నాయకులతో, అధికారులతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. నందికొట్కూరు మున్సిపాలిటీకి మంజూరైన కొత్త చెత్త కుండీలను మునిసిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకట్రామిరెడ్డి, టి పి ఓ రంగస్వామి మాజీ కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి,13వ వార్డు ఇంచార్జ్ ప్రాతకోట రమేష్, మల్లికార్జున రెడ్డి,షకీల్,విండో చైర్మన్ ముర్తుజావలి,టిడిపి మహిళా నాయకురాలు డాక్టర్ వనజ,టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీప్రసన్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దళితుల రిజర్వేషన్ హక్కులను తొలగించడం
# రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

**డిసిసి అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ**

**కర్నూలు ఏప్రిల్ 18సూర్య న్యూస్ :** దళితుల రిజర్వేషన్ హక్కులను తొలగించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ తెలియజేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్సి బజారన్న అధ్యక్షతన, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు నిర్వహణలో జరిగిన దళిత క్రిస్టియన్ రిజర్వేషన్ ల అంశం గురించి జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన క్రాంతి నాయుడు మాట్లాడుతూ దళితులు క్రైస్తవ మతంలోకి మారితే షెడ్యూల్డ్ కాస్ట్ (ఎస్సీ) హోదా కోల్పోతారని సుప్రీం కోర్టు చేసిన తాజా వ్యాఖ్యలు/తీర్పుపై మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 సమానత్వ హక్కును, ఆర్టికల్ 15 వివక్ష నిషేధాన్ని, ఆర్టికల్ 17 అంటరానితనం రద్దును, ఆర్టికల్ 25 మత స్వేచ్ఛను హామీ ఇస్తున్న నేపథ్యంలో, కేవలం మత మార్పిడి కారణంగా దళితుల రిజర్వేషన్ హక్కులను తొలగించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. 1950 రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా ాజ హోదాను మతానికి పరిమితం చేయడం, తరువాత సిక్కులు (1956), బౌద్ధులు (1990) వరకు విస్తరించినప్పటికీ క్రైస్తవులు, ముస్లింలను వెలివేయడం అన్యాయం. దళితులపై సామాజిక వివక్ష మతంతో




సంబంధం లేకుండా కొనసాగుతుందని రంగనాథ మిశ్రా కమిషన్ (2007) కూడా స్పష్టం చేసింది. కాబట్టి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాను విస్తరించి, మత పరిమితులను తొలగించి, రాజ్యాంగ విలువలైన సామాజిక న్యాయం, సమానత్వాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని క్రాంతి నాయుడు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు మూలింటి మారెప్ప, సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కైలాష్ నాయక్ సిపిఐ నుండి రామకృష్ణారెడ్డి కుల వివక్ష పోరాట సమితి అధ్యక్షులు ఆనందబాబు, బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు నుండి అరుణ్ కుమార్, ఎస్టీయు రత్నం యోసేపు, ఎస్ డి పి ఐ నుండి జహంగీర్ చర్చి ఫాస్టర్, ఎమ్మిగనూరు, కోడుమూరు కోఆర్డినేటర్లు ఎం కాశీం వలి, అనంతరత్నం మాదిగ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకమ్మ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బి మహేంద్ర నాయుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు ఎండ్లూరి లాజరస్, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజుద్దీన్, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేందర్ రెడ్డి, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, మాజీ కౌన్సిలర్ జి వెంకటస్వామి, షేక్ మాలిక్, ఎమ్మిగనూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముల్లా కాసిం వలి మొదలగు వారు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com